


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 198 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 25 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 198 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 25 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

- రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- వేసవి ప్రణాళికపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారలకు స్పష్టమైన ఆదేశాలు జారీ



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు.

వివరాలు 2లో..



# రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

- అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి
- వైయస్ఆర్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది
- కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు
- రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు
- అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించిన వైయస్ జగన్





పెన్ పవర్ డెస్క్: రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్ ఇవాళ వైయస్ఆర్ జిల్లాలో పర్యటించారు. తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామని వైయస్ జగన్ భరోసా కల్పించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో..

## తెలంగాణ నుంచి అప్పటి వరకు రిలీవ్ చేయవద్దు

### ఐపీఎస్ అధికారి మహంతికి హైకోర్టులో ఊరట

- ఏపీలో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులు
- క్యాట్‌లో విచారణ తేలేవరకు రిలీవ్ చేయవద్దన్న హైకోర్టు
- మహంతి పిటిషన్‌ను త్వరగా విచారించాలని క్యాట్‌కు ఆదేశాలు

వివరాలు 2లో..



## బోరుగడ్డ అనిల్ కు హైకోర్టు కీలక ఆదేశాలు




- గడువులోగా జైలు అధికారుల ముందు హాజరు కాలేదంటూ కోర్టు ధిక్కరణ పిటిషన్
- వివరణ ఇవ్వాలంటూ బోరుగడ్డకు హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ వారం రోజులకు వాయిదా

పెన్ పవర్ డెస్క్:టీడీపీ నేతలను దూషించిన కేసులో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. కోర్టు నిర్దేశించిన గడువులోగా జైలు అధికారుల

వివరాలు 2లో..

## తమిళనాడులోకి జనసేన ఎంట్రీ.. పవన్ సంచలనం!

- తమిళనాడులోకి జనసేన ఎంట్రీపై... పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- ప్రజలు కోరుకుంటే తమిళనాడులోకి జనసేన అడుగుపెడుతుందన్న పవన్
- సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని వ్యాఖ్య
- విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? చెప్పలేనన్న పవన్

వివరాలు 2లో..



## తప్పు చేయకుంటే ఉలికిపాటు ఎందుకు?

### విడదల రజనిపై ప్రత్తిపాటి పరోక్ష వ్యాఖ్యలు

- గతంలో అవినీతికి పాల్పడ్డారంటూ మాజీ మంత్రి విడదల రజనిపై కేసు
- దీని వెనుక ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కుట్ర ఉందన్న రజని
- నిజాయతీపరుడైన ఎంపీపై అవాకులు చెవాకులు పేలితే సరిపోతుందా? అంటూ ప్రత్తిపాటి ధ్వజం



వివరాలు 2లో..

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

- సహాయక చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ ను నియమించాలన్న రేవంత్
- సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశం
- నిపుణుల సలహాలతో ముందుకు వెళ్లాలని సూచన



వివరాలు 2లో..

## మన దేశంలో ఎంపీల జీతాలు పెరిగినయ్..

### ఇకపై నెలకు లక్ష కాదు.. అంతకు మించి..

- ఎంపీల జీతం రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెంపు
- రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు పెంపు
- మాజీ ఎంపీల పింఛన్ రూ.25,000 నుంచి రూ.31,000కు పెంపు
- అదనపు పింఛన్ రూ.2,000 నుంచి రూ.2,500కు పెంపు
- 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపు
- ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల వేతనాలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్లను సవరించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పెంచిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం... లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల జీతం నెలకు రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరిగింది. అలాగే, రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు పెంచారు. అంతేకాకుండా, మాజీ ఎంపీల పింఛన్‌ను నెలకు రూ.25,000 నుండి రూ.31,000కు పెంచారు. ఐదేళ్ల సర్వీసు తర్వాత ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2,000 నుండి రూ.2,500కు పెంచినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

## విశాఖ శారదాపీఠానికి జీవీఎంసీ నోటీసులు

- ప్రభుత్వ భూమిలో శాశ్వత కట్టడాలు నిర్మించారన్న జీవీఎంసీ
- వారం రోజుల్లో తొలగించకపోతే తామే తొలగిస్తామంటూ నోటీసులు
- తొలగింపునకు అయ్యే ఖర్చును పీఠం నుంచి వసూలు చేస్తామన్న జోనల్ కమిషనర్




పెన్ పవర్ డెస్క్:విశాఖలోని చినముషిడివాడలో ఉన్న శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన శాశ్వత

వివరాలు 2లో..

## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను

- బెట్టింగ్ యాప్ లు ప్రమోట్ చేసిన కేసులో విచారణకు హాజరైన శ్యామల
- ఇకపై బెట్టింగ్ లు ప్రమోట్ చేయనని వ్యాఖ్య
- విచారణకు పూర్తిగా సహకరిస్తానన్న శ్యామల



పెన్ పవర్ డెస్క్:ఆన్ లైన్ బెట్టింగ్ ను ప్రమోట్ చేశారనే కేసులో వైసీపీ నాయకురాలు, యాంకర్ శ్యామల పోలీసు విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో శ్యామలను పోలీసులు దాదాపు రెండున్నర గంటలకు పైగా విచారించారు. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో శ్యామల మాట్లాడుతూ... బెట్టింగ్ ను ఇకపై ప్రమోట్ చేయనని చెప్పారు. బాధ్యతగల పౌరురాలిగా ఇలాంటి వాటికి దూరంగా ఉంటానని చెప్పారు. బెట్టింగ్ యాప్స్ ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి లోటును ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు.

వివరాలు 2లో..

## ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ... మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం




- ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ
- ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ
- రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (GNU) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ SEU (GNU)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఉ హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022-23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉఉః అలాగే 80ఉఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023-24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి. అయినా సరే కొందరు ఎవరికీ దొరుకుతాం అన్న ఉద్దేశంతో రెచ్చిపోతూనే ఉన్నారు. కమిషన్లు తీసుకుని విరాళాలు స్వీకరిస్తున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఎక్కువగా గుజరాత్, తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్నట్లు ఐడెంటిఫై చేశారు. ఇలా తప్పుడు క్లెయిమ్ లు చేసిన వారు ఎవరైనా ఉంటే.. 200 శాతం ఫైన్ నుంచి తప్పించుకునేందుకు మార్చి 31, 2025 లోపు అప్డేట్ చేసిన ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ ఫైన్ సహా శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐటీ సెక్షన్ 80 జీజీసీని దుర్వినియోగం చేయొద్దని ఐటీ శాఖ అలర్ట్ చేస్తోంది. ఇలా నకిలీ విరాళాలు ఇస్తూ పన్ను రిటర్న్ లలో మోసపూరిత క్లెయిమ్స్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈ చర్యలు ఫలించి డిసెంబర్ 2024 వరకు, దాదాపు 90 వేల మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు తగ్గింపు క్లెయిమ్‌లను ఉపసంహరించుకున్నారు.చట్టం ప్రకారం, పన్ను నుంచి తప్పించుకోవడానికి రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వగల మొత్తానికి ఎలాంటి పరిమితి లేదు. ఇది కూడా చాలా మందికి కలిసి వస్తోంది. అయితే మీ నియోజకవర్గాల్లో పోటీ పెట్టని గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 5 లక్షలు ఆపై విరాళం ఇచ్చి.. సెక్షన్ 80ఉఉఅ కింద ట్యాక్స్ బెనిఫిట్ క్లెయిమ్ చేసుకుంటే? ఈజీగా ఐటీ శాఖకు దొరికిపోవడం ఖాయమే. సో బీ అలర్ట్. కొన్ని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వల్ల మిగితా వాటికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

## మన దేశంలో ఎంపీల జీతాలు పెరిగినయ్..

- మొదటి పేజీ తరువాయి

జరుగుతున్న సమయంలోనే ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్ల పెంపు ప్రకటన వెలువడటం గమనార్హం. ఇంతకు ముందు 2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం మరియు అలవెన్సులను సవరించారు. ఆ సమయంలో ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ. 1,00,000గా నిర్ణయించారు. 2018 సవరణ ప్రకారం, వేతనాలకు అదనంగా.... ఎంపీలు తమ కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించడానికి నియోజకవర్గ భత్యంగా రూ. 70,000 పొందుతున్నారు. దీనితోపాటు, నెలకు కార్యాలయ భత్యంగా రూ. 60,000, పార్లమెంటరీ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ. 2,000 అందుకుంటున్నారు. ఈ అలవెన్సులు కూడా ఇప్పుడు పెరగనున్నాయి.

వీటితో పాటు, ఎంపీలకు ఫోన్ మరియు ఇంటర్నెట్ వినియోగం కోసం వార్షిక భత్యం కూడా లభిస్తుంది. వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం చేయవచ్చు. రోడ్డు మార్గం గుండా వెళితే మైలేజ్ అలవెన్స్ కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50,000 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు 4,000 కిలో లీటర్ల నీటిని కూడా పొందుతారు.ప్రభుత్వం వారి గృహ వసతిని కూడా భరిస్తుంది. వారి ఐదేళ్ల పదవీకాలంలో, ఎంపీలకు ఢిల్లీలో అద్దె లేని వసతి కల్పిస్తారు. వారి సీనియారిటీ ఆధారంగా హాస్టల్ గదులు, అపార్ట్‌మెంట్లు లేదా బంగ్లాలు పొందవచ్చు. అధికారిక వసతిని ఉపయోగించకూడదనుకునే వ్యక్తులు నెలవారీ గృహ అద్దె భత్యం పొందడానికి అర్హులు.

# రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

**మానవతా దృక్పథంతో వ్యవహరించండి:**

చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023%-%24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు. ఆ తర్వాత 2024%-%25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు. దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం. అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు. ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? చంద్రబాబుగారి పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది వరసరగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ%-%క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ%-%క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలేదన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

**పెట్టుబడి సాయం లేదు:**

రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబుగారు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

**నిరుపయోగంగా కోల్డ్ స్టోరేజీ:**

పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం. కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు. దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేది.

**దారుణంగా పతనమైన పంటల ధర:**

రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది.ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు. మిర్చిది అదే పరిస్థితి. ధాన్యం కొనుగోలుదీ అదే పరిస్థితి. టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. గతంలో చీనీ పంటకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టన్నుకు లక్ష వరకు వచ్చింది. స్యూట్ (కమిషన్) లేకుండా రైతులకు మేలు చేయగా, ఈరోజు అదే ధర కేవలం రూ.23 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు మాత్రమే.

**ప్రతి రైతుకు ఇదే నా భరోసా:**

4 వేల ఎకరాల రైతులకు ఒకటే భరోసా ఇస్తున్నాను. ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడుగారు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే.

చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం. అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని శ్రీ వైయస్ జగన్ వివరించారు.

వైయస్ఆర్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది. మన వైయస్ఆర్‌సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశాం. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉంది. మా ప్రభుత్వంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేకపోతున్నారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తాం. అధికారంలోకి వచ్చాక ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం' అని రైతులకు హామీ ఇచ్చారు.

# తమిళనాడులోకి జనసేన ఎంట్రీ..

జనసేన పార్టీ విస్తరణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోరిక మేరకు జరగాలని ఉంటే... తమిళనాడులో జనసేన కచ్చితంగా అడుగు పెడుతుందని ఆయన అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి వ్యక్తి అని... ప్రత్యర్థులపై పగ తీర్చుకోవాలనే ఉద్దేశం లేని ఆయన ఉదార వైఖరిని అభినందించాల్సిందేనని చెప్పారు. పార్టీ పెట్టడం ముఖ్యం కాదని... దాన్ని నిలబెట్టుకోవడమే ప్రధానమని అన్నారు. రాజకీయాల్లో ఎంతో ఓపిక అవసరమని చెప్పారు.

సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని అన్నారు. ఆ ఘనత కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమయిందని చెప్పారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అద్భుతమని కితాబునిచ్చారు. తమిళనాడులో అన్నాదురై, ఎంజీఆర్ ను తాను ఆదర్శంగా తీసుకుంటానని తెలిపారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ లకు వచ్చిన అవకాశం మరెవరికీ రాలేదని చెప్పారు. మనం ఎంత పాప్యులర్, మన వద్ద ఎంత డబ్బు ఉందనేది ముఖ్యం కాదని... మన ఐడియాలజీ ప్రజల్లోకి ఎంతవరకు వెళ్లిందనేదే ముఖ్యమని అన్నారు.రాజకీయరంగం అత్యంత కఠినమైనదని... ఇక్కడ అందరూ శత్రువులేనని పవన్ చెప్పారు. రాజకీయాల వల్ల వ్యక్తిగత జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. తమిళనాడులో విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? తాను చెప్పలేనని అన్నారు. ఇరువైపులా ఓట్ల షేరింగ్ జరుగుతుందా? అనేది కూడా అనుమానమేనని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేన మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందని అన్నారు. తమిళనాడులో టీవీకే, ఏఐఏడీఎంకే పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం కుదురుతుందో? లేదో? చెప్పలేమని అన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**ప్రభుత్వం తరపున మజ్జిగ**

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి... వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరపున మజ్జిగ అందించామని... ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది అధికారులు గ్రహించి, ఆ మేరకు ప్రభుత్వ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

**పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు**

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు.

అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు... వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

అటు, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని... తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు.

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ... మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

యూనివర్సిటీ స్థాపించడానికి GNU సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబ డి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో GNU బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %ాజుఖ% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్ఛ్సేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది.

ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జ్, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయకుంటే ఉలికిపాటు ఎందుకు?

**పెన్ పవర్ డెస్క్:**పల్నాడు జిల్లాలో ఓ స్టోన్ క్రషర్స్ సంస్థ మేనేజ్ మెంట్ ను బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై మాజీ మంత్రి విడదల రజనిపై కేసు నమోదు కావడం తెలిసిందే. అయితే తనపై పెట్టింది అక్రమ కేసు అని, దీని వెనుక టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కుట్ర ఉందని విడదల రజని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పందించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని విడదల రజనిని పరోక్షంగా ప్రశ్నించారు. అవినీతికి పాల్పడలేదనప్పుడు రాయబారాలు ఎందుకు చేస్తున్నారంటూ నిలదీశారు. తప్పు చేసిన వాళ్లు ఎవరైనా సరే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారు అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నిజాయతీపరుడైన ఎంపీ మీద అవాకులు చెవాకులు పేలితే సరిపోతుందా? గతంలో అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న వ్యక్తి నేడు నీతులు చెబుతుండడం ఆశ్చర్యంగా ఉంది అని వ్యాఖ్యానించారు. నాడు అధికార గర్వంతో అరాచకాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తోంది అంటూ విమర్శించారు.

## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను

- మొదటి పేజీ తరువాయి

బెట్టింగ్ లకు పాల్పడటం, బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడం తప్పేనని శ్యామల చెప్పారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని... విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున... మాట్లాడటం సరికాదని చెప్పారు.

## విశాఖ శారదాపీఠానికి జీవీఎంసీ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

కట్టడాలను తొలగించాలని జీవీఎంసీ స్పష్టం చేసింది. వారం రోజుల్లోపు తొలగించకపోతే, తామే తొలగిస్తామని జీవీఎంసీ జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. అంతేగాకుండా, తొలగింపునకు అయ్యే ఖర్చును శారదాపీఠం నుంచే వసూలు చేస్తామని అన్నారు. శారదా పీఠంలో మొత్తం 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయని, కొంత స్థలం కూడా ప్రభుత్వ భూమిలో ఉందని వివరించారు. కాగా, శారదా పీఠంలో 22 సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని పెందుర్తి తహసీల్దార్ గుర్తించారు.

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.

## బోరుగడ్డ అనిల్ కు హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

ముందు బోరుగడ్డ హాజరు కాలేదంటూ... హైకోర్టులో పోలీసులు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... గడువులోగా జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను ఆదేశించింది. తన తల్లికి అనారోగ్యం పేరుతో కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించిన వ్యవహారంపై కోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంపై నివేదికను సీల్డ్ కవర్ లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది.

## తెలంగాణ నుంచి అప్పటి వరకు రిలీవ్ చేయవద్దు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ తేలే వరకు తెలంగాణ నుంచి ఆయనను రిలీవ్ చేయవద్దని కోర్టు ఆదేశించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ని ఆశ్రయించారు. డీవోపీటీ, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ క్యాట్ విచారణను వాయిదా వేసింది.డీవోపీటీ ఉత్తర్వుల మేరకు మహంతి మార్చి 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. మహంతి పిటిషన్‌ను త్వరగా విచారించాలని క్యాట్‌ను హైకోర్టు ఆదేశించింది.

# కార్పొరేటర్లుగా మాకు గుర్తింపు ఏది ?





- పార్టీపై మాకు వ్యతిరేకత లేదు
- స్వార్థ,సామాజికవర్గ భేదాల మధ్య నిలువలేక..
- కార్పొరేటర్లుగా మా ఉనికిని కాపాడుకోవాలి గనుక పార్టీని వీడాము

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 24:** వైసీపీలో కొందరి స్వార్థ, సామాజికవర్గ విభేదాలు పార్టీని వీడానికి ప్రధాన కారణాలు.రాష్ట్రంలో వైసిపి అధికారంలో లేకపోవచ్చు గాని.విశాఖ నగర మేయర్, మెజారిటీ సభ్యుల సంఖ్యబలం కలిగివున్న కౌన్సిల్ లో కార్పొరేటర్ లను కాపాడుకోలేని పరిస్థితి రావడం,అది తెలిసిఅధిష్టానం తగు జాగ్రత్తలు తీసుకోలేదు. ముఖ్యంగా మేయర్ తన పదవిని కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు కార్పొరేటర్లను సమావేశపరిచి వారిని కాపాడుకోవాల్సిన అవసరత ఎంతైనా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి మేయర్ పీఠంపై గురి పెట్టింది.అవకాశం కోసం ఎదురుచూసిన కూటమి నాయకులు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.మొదటి విడతగా వైసిపి కార్పొరేటర్లను టిడిపి జనసేన పార్టీలలో చేర్చుకోవడం జరిగింది. సంఖ్యాబలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తూ కొందరిని అమరావతిలో మరికొందరిని పార్టీ కార్యాలయాలలో పార్టీ కూటమిలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం మేయర్ పై అవిశ్వాస తీర్మానం చేపట్టాలని జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు సభ్యులతో కలిసి శాసనసభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.మేయర్ తన పదవిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ కార్పొరేటర్లు సమావేశపరిచి వారిని సముదాయించ వలసిన అవసరం ఉన్నప్పటికీ మేయర్ ప్రయత్నాలు చేయకపోవడం విమర్శలకు దారితీస్తున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉన్న వారిని బుజ్జగించడం వంటి చర్యలు ముందుగానే తీసుకున్నట్లయితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ముఖ్యంగా నాలుగు సంవత్సరాల కాలంలో మేయర్ వార్డు అభివృద్ధికి కోట్లాది రూపాయలు జీవీఎంసీ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం,వార్డు లో జరిగిన అభివృద్ధిని మహానగర అభివృద్ధిగా భావించారని మిగిలిన వార్డులో అభివృద్ధి కుంటూ పడిందని,కొందరి కార్పొరేటర్లపై వ్యక్తిగత విమర్శలు చేయడం వారిని చులకన భావంతో చూడడం ప్రస్తుత పరిస్థితులకు కారణంగా వారు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ కౌన్సిల్లో వైసీపీకి అత్యధిక సంఖ్యాబలం కలిగి సభ్యులను కాపాడుకోవడంలో విఫలం చెందారని ప్రజాసంఘాలు విశ్లేషకులు అభిప్రాయం.మరి కొద్ది రోజులలో ఉత్కంఠకు తెరపడనుంది.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మూగజీవాలు మృత్యుఘోషపై స్పందించినపశువైద్యసిబ్బంది





సామాజిక సేవకుడు అర్జునరెడ్డి

పెన్ పవర్ ఎక్స్‌క్లూసివ్ ఎఫెక్ట్

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24:-** లోతుగెడ్డ పంచాయతీచెరపల్లి గ్రామంలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నా స్పందించని అధికారులు అన్న కథనానికి పశువైద్యాధికారులు మరియు సిబ్బంది సోమవారం స్పందించినట్లు చింతపల్లి మండల సామాజిక కార్యకర్త దేపూరం కూర్మారావు సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి కి తెలియజేశారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో చెరపల్లి గ్రామానికి చేరుకుని, మూగజీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. లోతుగెడ్డ పశు వైద్యాధికారి దమయంతి, సచివాలయ వెటర్నరీ సిబ్బంది మనోజ్, లోవకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారని అర్జున్ రెడ్డి అన్నారు. దీంతో గ్రామస్తులు స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఫిర్యాదుదారుల తో ముఖాముఖి

- పునరావృతం కాకుండా సంతృప్తికరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలి
- అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.
- ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారు లు కృషి చేయాలి
- అర్జీలు వచ్చిన 24 గంటలలోపు విచారణ చేపట్టి
- పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 309 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చ్ 24 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంట లలోపు ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారు లు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరా వృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్య మైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో ముఖాముఖీ గా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవ స్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికా రులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.లి అధికారులతో సమీక్ష సమావేశం.ప్రజా సమస్య ల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నా రు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యత తో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు.జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీదారులతో స్వ యంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారా న్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిం దంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.రెవెన్యూ సదస్సు లలో వచ్చిన గ్రీవెన్స్ లలో ఇంకా పరిష్కారం కాని దరఖాస్తులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమో దు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించా రు,విఎమ్ఆర్డిఏ మరియు స్టాంప్స్ అండ్ రిజి స్ట్రేషన్ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసు లతో పాటు వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అదే శించారు.చివరగా ప్రజలు వడదెబ్బ తగలకుం డా తీసుకోవలసిన జాగ్రత్తలు, తగిలినప్పుడు చేపట్టవలసిన చర్యల గురించి తెలియజేసే గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు, సోమ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొ త్తం 309 వినతులు అందాయి. వాటిలో రెవె న్యూ శాఖకు చెందినవి 123 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 36, జీవీఎంసీ సంబంధించి 88 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సం బంధించి 62 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# రుషికొండలో బ్లూఫ్లాగ్ బీచ్ రెపరెపలాడేలా






- కూటమి ప్రభుత్వం కూడా రెపరెపలాడేలా
- చూడాల్సిన బాధ్యత ప్రజలదే
- పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించా ము
- భూములు అన్యాక్రాంతం అయితే చర్యలు కఠినంగా మంత్రి దుర్గేష్
- రుషికొండ బీచ్ లో బ్లూఫ్లాగ్ జెండా ఎగురవేసిన మంత్రి కందుల దుర్గేష్
- రుషికొండ బీచ్ కు మళ్లీ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్.
- బీచ్ సౌందర్యం,స్వచ్ఛతను కాపాడేలా కార్యక్రమాలుండాలని తెలిపిన మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలో బీచ్ పర్యాటకానికి మరింత ఊత మిచ్చే విధంగా ప్రభుత్వ చర్యలు ఉంటాయన్న మంత్రి దుర్గేష్
- బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ ను పదికాలాల పాటు నిల బెట్టుకోవాలంటే ప్రజల భాగస్వామ్యం అవస రమని తెలిపిన మంత్రి దుర్గేష్
- నిర్వహణ సామర్థ్యం పెంపొందించుకునేందుకు
- నాయకులు, అధికారులు, ప్రజలు సమైక్యంగా పనిచేయాలని పిలుపు
- బీచ్ పరిశుభ్రతకు పర్యాటకులు పూర్తిస్థాయిలో సహకరించాలని పిలుపు

**భీమిలి, పెన్ పవర్,మార్చి 24 :**అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా త ద్వారా పర్యాటకాభివృద్ధి, ఆదాయం పెంపొం దించేందుకు కృషి చేస్తామన్న మంత్రి దుర్గేష్

భూములు అన్యాక్రాంతం అయితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించిన మంత్రి దుర్గేష్ విశాఖపట్నంలోని ప్రఖ్యాత రుషికొండ బీచ్ లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బ్లూఫ్లాగ్ జెండా ఆవిష్కరించారు. సోమ వారం ఉదయాన్నే విశాఖపట్నం చేరుకున్న మం త్రి కందుల దుర్గేష్ కు అధికారులు, నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రుషికొండ బీచ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం నిర్ల క్ష్యం కారణంగా బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ తాత్కాలి కంగా రద్దు అయిందని, తమ దృష్టికి రాగానే వెంటనే దాన్ని పునరుద్ధరించేందుకు అవసరమై న చర్యలు అన్నీ తీసుకున్నామన్నారు. అంతర్జా తీయ పర్యాటకుల ఆకర్షణకు బ్లూఫ్లాగ్ సర్టిఫికే షన్ తోడ్పడుతుందని ఈ నేపథ్యంలో బీచ్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సూచించా రు. ఈ బీచ్ లో బ్లూ ఫ్లాగ్ నిరంతరంగా ఉండేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ ల నేతృత్వంలో ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసుకున్నామన్నారు. బీచ్ లను పరిశుభ్రంగా ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తిం చాలన్నారు. బ్లూఫ్లాగ్ బీచ్ పదికాలాల పాటు నిలబడాలన్నా, పర్యాటకులను విశేషంగా ఆక ర్షించాలన్నా ప్రజలు, స్థానికుల భాగస్వామ్యం చాలా అవసరమన్న అభిప్రాయాన్ని మంత్రి దుర్గే ష్ వ్యక్తం చేశారు.నిర్వహణ సామర్థ్యం పెంపొం దించుకునేందుకు నాయకులు, అధికారులు, ప్రజలు సమైక్యంగా పనిచేయాలని పిలుపు ని చ్చారు.మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ ను డెన్మార్క్ కు సంబంధించిన సంస్థ తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించిందనే విషయాన్ని గుర్తుచేశారు. పూర్తిగా రద్దుచేస్తామని సంబంధిత నిర్వాహకు లు ఎక్కడా చెప్పలేదన్నారు.తాత్కాలిక ఉపసం హరణ ద్వారా నిర్వహణ సామర్థ్యం పెంచుకునే బాధ్యతను గుర్తుచేసిందన్నారు. ఈ క్రమంలో విశాఖ రుషికొండ బీచ్ కి బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ జరిగిందన్నారు. రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం సులభమే కానీ వాటి సమర్థ నిర్వహణకు సమైక్యంగా పనిచేయాల్సి న అవసరముందని మంత్రి దుర్గేష్ అభిప్రాయప డ్డారు. బీచ్ ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా చెత్తవేయ కూడదని, సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు సహా ఏది పడితే అది విసిరివేయకూడదని, నీటిని కలుషితం చేయకూడదని, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని పర్యాటకులకు, ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ ప్రదేశంలో నిర్ణయించిన నిర్దేశి త విధానాలను ప్రజలు పాటించేలా ప్రోత్సహిం చాలన్నారు.బీచ్ కు అంతర్జాతీయ పర్యాటకుల ను ఆకర్షించేందుకు ఈ బ్లూ ఫ్లాగ్ తోడ్పడుతుం దని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. దీనివల్ల బీచ్లోని పరిశుభ్రత, ఇతర సదుపాయాలు అ న్ని సక్రమంగా నిర్వర్తించాల్సిన బాధ్యత పర్యా టక శాఖపై ఉందని చెప్పారు.పర్యాటక శాఖపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది: మంత్రి దుర్గేష్,రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలుపుతూ కొత్త పర్యాటక పాలసీని తీసుకొచ్చామని, పర్యాటక రంగానికి పరిశ్రమహెూదా కల్పించామ ని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో ప్రత్యేకించి విశాఖపట్నంలోని పర్యాటక శాఖ అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి పర్యాట కాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విశాఖను అందంగా నిర్మించేందుకు అందరం మరింత కష్టపడదామన్నారు. ఈ క్రమంలో బాంబూ పాసింగ్ పేస్ లాంటివి ఏర్పాటు చేద్దామన్నా రు.బీర్, వైన్ తదితర బీచ్ శాక్స్ ను ప్రవేశపెట్టి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తామన్నా రు. తద్వారా పర్యాటకాభివృద్ధితో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం అయ్యేందుకు అవకాశముంటుందన్నారు. ఈ అంశాన్ని సీఎం దృష్టిలో ఉంచామన్నారు. త్వరలోనే నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నామన్నారు. స్థాని కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్య లు తీసుకుంటాం: మంత్రి దుర్గేష్ రాష్ట్రంలోని 974 కి.మీల సుదీర్ఘ సముద్ర తీరంలో ఉన్న ఎన్నో బీచ్ ల్లో విశాఖలోని రుషికొండ బీచ్ కు ఒక ప్రత్యేకత ఉందని తెలిపారు.సహజ సిద్ధ అందాలు, చుట్టూ ఉన్న ప్రకృతి సంపద, భవి ష్యత్ తరాల వారికి పర్యావరణ జ్ఞానాన్ని అందించేలా బ్లూఫ్లాగ్ బీచ్ తయారు కావాల న్నారు.రుషికొండ సాధారణ బీచ్ కాదని కష్టపడి బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ తెచ్చుకున్నామని వివరించా రు. బీచ్ లో సౌందర్యానికి, స్వచ్ఛతకు పెద్దపీట వేయాలన్నారు. బీచ్ లో అంతర్జాతీయ ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తద్వారా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థాని కంగా ఉపాధి పొందుతున్న మత్స్యకారుల జీవితాలు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత తమదన్నారు. నిబంధనల ప్రకారం ఎన్ని కార్య క్రమాలు చేసినా ప్రజాప్రతినిధులుగా మానవీయ కోణం ఆవిష్కరించే బాధ్యత తమకు ఉంటుంద న్నారు.ఇక్కడ భూములు అన్యాక్రాంతం అయి తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరిం చారు. స్థానిక ప్రజల అవసరాలు గుర్తిస్తామన్నా రు. తదనుగుణం గానే తమ పద్ధతులుంటాయ న్నారు.అంతిమంగా రుషికొండలో బ్లూఫాగ్ బీచ్ రెపరెపలాడేలా చేశామన్నారు. కూటమి ప్రభు త్వం కూడా రెపరెపలాడే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు.బ్లూఫ్లాగ్ అజరామం గా నిలిచేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఉగాది నుండి ప్రజల భాగస్వామ్యంతో పరిపా లన ఎలా జరపాలి అన్న అంశంపై ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు కార్యక్రమం ప్రారంభిం చబోతున్నారని తెలిపారు. తద్వారా పరిపాలనో ప్రజల భాగస్వామ్య ఆవశ్యకతను వివరించను న్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పర్యాట కాభివృద్ధిని ప్రోత్సహిస్తోన్న ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలిపారు.ఏపీటీడీసీ ఎం.డీ ఆమ్రపాలి కాట పర్యాటకశాఖ అభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి దుర్గేష్ పలువురికి లైఫ్ జాకెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, ఏపీటీడీసీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, పర్యాట క శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# మద్య నిషేధం విధించాలని,సూపర్ సిక్స్ పథకాలు



● తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పి. ఓ .డబ్ల్యు . ధర్నా

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24** :కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాపిత కార్యక్రమాలు నిర్వహించాలని పిఓడబ్ల్యూ రా ష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఆ పిలుపులో భాగం గా విశాఖ జిల్లా కమిటీ సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిం చింది,ఈ ధర్నా కార్యక్ర మానికి పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్ వెంకటలక్ష్మి అధ్యక్షత వహించగా, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి లక్ష్మీ ధర్నా ని ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడా నికి గత ప్రభుత్వ వైఫల్యాలు ఎంతగా ఉపయో గపడ్డాయో, అంతకన్నా ఎక్కు వగా సూపర్ సిక్స్ పథకాల హామీలు ప్రజల్ని ఆకర్షించి, నేటి పాలకులకు అధికారాన్ని అప్పజె ప్పాయన్నారు. గత ప్రభుత్వం నవరత్నాలని చెప్పి అమలు చేయలేదని, తాము మాత్రం అభివృద్ధి, సంక్షే మం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నామని, సంపదని సృష్టించడం దాన్ని పంప కం చేయడం మాకు తెలుసని, అందుకు సూపర్ సిక్స్ ప్రకటించామని, అది మహా రత్నాల లాం టిదని చంద్రబాబు నమ్మబలికాడు.

నాటి మాట

ప్రకటించిన సూపర్ సిక్స్ లో నాలుగు మహిళలకేనని అవి ఒకటి ఆడబిడ్డ నిధి రెండు తల్లికి వందనం, మూడు దీపం పథకం, నాలుగు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా మహిళల కళ్ళ ల్లో ఆనందం చూస్తామన్నారు. ఇక ఐదవది యువగళం ద్వారా యువకులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం కానీ లేనట్లయితే నెల కు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వడంగాని చేసి వారిని శక్తివంతులుగా తయా రు చేస్తామని, ఆరవది అన్నదాత సుఖీభవ రైతులను రాజులుగా తయారు చేయడానికి రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఇస్తానని హామీలు ఇచ్చారు.

నేటి మాట

రాష్ట్రం అప్పుల పాలు అయిందని, ఆర్థిక పరిస్థితి కడు ఘోరంగా ఉందని, ఇవి అమలు చేయాలంటే పన్నులు పెంచాలని అంటున్నారు. దీపం పథకానికి తల్లికి వందనానికి ప్రకటించిన దానికి భిన్నంగా సగం నిధులే కేటాయించారు.

మహిళల పరిస్థితి

మహిళల ఉపాధి కల్పనకు, చట్టాల పటిష్ఠతకు, అత్యాచారాలు లైంగిక వేధింపుల నివారణకు, మహిళల అక్రమ రవాణా నివారణకు మద్యం మత్తు, అశ్లీల వెబ్సైట్ల నిరోధానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి కార్యాచరణ పథకం లేదు. పైగా మహిళలపై హింసను మరింత పెంచి జీవితాల ను ధ్వంసం చేస్తున్న మద్యాన్ని పూర్తి ఆదాయ వనరుగా మార్చుకోవాలని చూస్తున్నది. ప్రభు త్వం యొక్క ఈ వైఖరిని పి ఓ డబ్ల్యు తీవ్రంగా ఖండిస్తోంది మహిళలు మొదటి నుండి మద్యా న్ని నిషేధించమని అడుగుతున్నారు, పోరాడు తున్నారు. కానీ ప్రభుత్వాలు దానిని విడిచిపెట్టి మహిళలు అడగని పథకాలను ప్రకటించి మహి ళా ఉద్ధరణ చేస్తున్నామని అంటున్నారు. ప్రభు త్వం యొక్క ఈ వైఖరిని పి ఓ డబ్ల్యు తీవ్రంగా ఖండిస్తుంది. కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రజలకు ఇచ్చిన హామీలను బేషరతుగా అమ లు చేయాలని డిమాండ్ చేస్తున్నది. అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నుండి ఐ యఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటే శ్వర్లు, భీమ్సేన వార్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు కే చిన్నారావు, రాజేంద్రప్రసాద్, భారత నాస్తిక సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి నూకరాజు, ప్రొఫెసర్ సూరప్పడు మాట్లాడగా, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం నగర కన్వీనర్ ఈసర లక్ష్మి, అరుణోదయ సాంస్కృ తిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు డి ఏడుకొండలు పాల్గొన్నారు. అరుణోదయ కళాకారులు సూ పర్ సిక్స్ బండారాన్ని బయటపెట్టే పాటలను, మద్య అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పోరాట సందేశాన్ని ఇచ్చే పాటలు పాడా రు. పి ఓ డబ్ల్యు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కె ఎస్ రోహిణి దేవి కార్యదర్శి ఇందిర కోశాధి కారి వరలక్ష్మి కమిటీ సభ్యులు ఈసర లక్ష్మి రూప గీత జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆందోళన.





**డుంబ్రిగుడ,పెన్ పవర్,మార్చి 24:** మండల గిరిజనుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికై ఈనెల 8 నుంచి సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. అక్కడ వచ్చిన సమస్యలు డిమాండ్ చేస్తూ మండల కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో ప్రేమసాగర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి మారుమూల గ్రామాల్లో అనేక గ్రామాలు రోడ్డు, తాగునీరు, కొండపోడు పట్టాలు, వంతెనలుతో పాటు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం చేపట్టిన ప్రజా యాత్రలో సమస్యలు బయటకు వచ్చాయని చెప్పారు. అక్కడ వచ్చిన సమస్యలు పరిష్కారానికి ఆందోళన చేపట్టడం జరిగింది అన్నారు. తక్షణమే అధికారులు ప్రభుత్వ స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి.సురేష్ కుమార్, సూర్యనారాయణ, దోంబు, గిరిజనులు పాల్గొన్నారు.

## వేసవిలో వడదెబ్బ తగలకుండా గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

● దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 24:**గిరిజన ప్రజలు వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు.సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుమ్మిరేవుల పంచాయతీ కాకనూరు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామంలో మహిళలు, చిన్నారులు, విద్యార్థులకు వైద్యాధికారి ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో ఆదివాసీలకు జ్వరం, దగ్గు, జలుబు రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.వ్యాధి సోకిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు.వేసవి ప్రారంభం కావడంతో పగటిపూట ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీళ్లు అధికంగా తాగాలని, నిల్వ ఆహారం తినరాదని ఆమె తెలిపారు.చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, శిశువులకు నాటు వైద్యం పసర మందులు పట్టారాదన్నారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు క్షయ పై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లోవ కుమారి, ఏఎన్ఎంలు సీత, మత్స్య కొండ, పారామెడికల్ సిబ్బంది చందు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 85 ఫిర్యాదులు




**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,విశాఖపట్నం మార్చి 24** :ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సోమవారం 85 ఫిర్యాదులు రావడం జరిగినది,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో నగర పోలీసు కమిషనర్ %ణతీ%.శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్.ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరె న్స్ హాల్ నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ. సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.జరిగిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 85 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యల ను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ కి అందజేసినారు. సి.పి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని,సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధిం చి, చట్టపరంగా తగిన చర్యలు తీసు కోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరి ష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుం బ కలహాలు, భూవివాదాలు, భార్య భర్తల గొడ వలు, మోసానికి సంబంధించినవి మరియు సివి ల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## భూముల వ్యవరాలను మరింత లోతుగా అధ్యయనం





- బాధితులకు సరైన వివరణ ఇవ్వాలని
- ప్రజా దర్బార్ కి వచ్చిన ఫిర్యాదులను సత్వర మే పరిష్కరించాలి
- వి.ఎం.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ఎం.వి ప్రణవ్ గోపాల్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం మార్చి 24** :వి ఎం ఆర్ డి ఎ ప్రజాదర్బార్ కి వచ్చిన ఫిర్యా దులను సత్వరమే పరిష్కరించాలని వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపా లిటిన్ కమిషనర్ శ్రీ విశ్వనాధన్ లు అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉదయం వి. ఎం.ఆర్.డి.ఎ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా దర్బార్ కి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ లో వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్ లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కు వ చ్చిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరి ష్కరించాలని ఆదేశించారు. పలుమార్లు కార్యా లయం చుట్టూ తిరగకుండా బాధితులకు న్యా యం చేయాలని సూచించారు. బాధితుల సమ స్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబం ధిత అధికారులకి పలు సూచనలు చేశారు. భూ ముల వ్యవరాలను మరింత లోతుగా అధ్యయ నం చేసి, బాధితులకు సరైన వివరణ ఇవ్వాలని సూచించారు. సోమవారం ప్రజా దర్బార్ కి మొత్తం ఫిర్యాదులు- వచ్చాయి.వీటిలో - పరి పాలన,ప్లానింగ్ ,ఎస్టేట్, విభాగాలకు సంబంధిం చిన ఫిర్యాదులు అందాయి.

ఈ సమావేశంలో కార్యదర్శి మురలీకృష్ణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు

## ప్రజా చైతన్య యాత్రలో పలు సమస్యలపై వినతి పత్రం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 24:**సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మండలంలో ఉన్న 16 పంచాయతీల యొక్క పలు సమస్యల పట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ ఆదిమ జాతి పివిటిజి గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన పీఎం జన్ మన్ గృహాలకు ఐదు లక్షలకు పెంచాలని, అలాగే నూతనంగా ఇల్లుకు పెంచిన 75 వేల రూపాయలను గతంలో ఇండ్లు కట్టుకున్న వారికి కూడా వర్తింపజేయాలని, వారు ఎంతో ప్రయాసపడి అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారని తెలిపారు. ఆర్ వి నగర్ నుంచి పాలగడ్డ వరకు గల రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని గ్రామాలకు రోడ్లను మంజూరు చేయాలని, గ్రామాలకు వేస్తున్న రోడ్లకు అటవీ శాఖ అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల గృహ సమస్యలు, ఇతర సమస్యలపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబుకు, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సీతారాం,ఆర్ఐ మహాదేవకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి కోటేశ్వరరావు, ఎం. చంటిబాబు, కె బాలయ్య, గుమ్మిరేవుల మాజీ సర్పంచ్ పి.బాబురావు, జనసేన పార్టీ నాయకులు సిద్ధార్థ మార్క్, కిల్లో బాబురావు, గిరిజన సంఘం నాయకులు జి. పరమేశ్వరరావు, పాంగి నాగేశ్వరరావు, కొర్ర రాంబాబు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అంగన్వాడి సూపర్వైజర్ మృతి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24** :చింతపల్లి శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) పరిధిలోని ప్రాజెక్ట్ గ్రేడ్-1 సూపర్వైజర్ గా విధులు నిర్వర్తిస్తున్న చిక్కం సత్యవతి

ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు పోషణ బి చింతపల్లి హైస్కూల్లో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం జరుగుతున్న సమయములో శు క్రవారం పాఠశాల ఆవరణంలో పాట పాడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయిన ఆమెను తోటి ఉద్యోగస్తులు హుటాహుటీన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలందించి, మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ తో హై స్ట్రోక్ రావడంతో తుది శ్వాస విడిచినారు . సహచర ఉద్యోగస్తులు తరలి వెళ్లి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అంగన్వాడి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.

## సిగినాపల్లి వివోలో ఉల్లాస్ పరీక్ష




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 24:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో సిగనాపల్లి ఎంపీపీ పాఠశాల వద్ద పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఇన్విజిలెటర్ గా ఆశ కార్యకర్త పర్యవేక్షించారు.వివోఎ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులకు ఐ.పీ.ఎల్. మ్యాచ్ చూసే అవకాశం

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎసిఏ తన సొంత నిధులతో 30 టికెట్స్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 24 :** వైజాగ్ క్రికెట్ స్టేడియంలో 30 మంది అనాథ చిన్నారులకు ఐ.పీ.ఎల్. మ్యాచ్ చూసే అవ కాశం కల్పించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేష న్ ఎసిఏ తన సొంత నిధులతో 30 టికెట్స్ కొని వైజాగ్ లోని పాపా హోమ్ అనాథ శరణాలయా నికి అందజేత ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఢిల్లీ క్యా పిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికె ట్ మ్యాచ్ వీక్షించేందుకు విచ్చేసిన పాపా హో మ్స్ చిన్నారులు,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అ ధ్యక్షుడు ఎం.పి.కేశినేని శివనాథ్ (చిన్ని) కి పా పా హోమ్ చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ




**హుకుంపేట,పెన్ పవర్ మార్చి 24.**అల్లూరి జిల్లా హుకుంపేటలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం. సందర్భంగా హుకుంపేటలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కేంద్ర. సిబ్బంది మెయిన్ రోడ్డు నుంచి ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు క్షయ వ్యాధిని నివారించవచ్చు కట్టడి ఎలా చేయవచ్చు అంటూ ప్లే కార్డ్స్ పట్టుకొని నినాదాలు చేశారు క్షయ వ్యాధి ఉన్నవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకుంటు క్షయ వ్యాధికి తగు మందులు వాడడం వలన క్షయవ్యాధి నయమవుతుందని ఈ సందర్భంగా డాక్టర్లు ప్రజలకు తెలియజేశారు రెండు వారాల కన్నా ఎక్కువగా దగ్గు ఉన్నట్లయితే క్షయ పరీక్ష చేయించుకోవాలని ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుకుంపేట ఉప్ప ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన డాక్టర్ మోహన్, డాక్టర్ రేఖ,పి. హెచ్, ఏ.ఎన్.ఎం,హెచ్.పి,లు,హెల్త్ సూపర్వైజర్లు,ఆశా కార్యకర్తలు,హెల్త్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా ప్రకటించడమే లక్ష్యం





● ఐటిడిఏ ఇన్చార్జి పి.ఓ.జెసి డా. ఎం.జె.అభిషేక్ గౌడ

**పాడేరు,పెన్ పవర్ మార్చి 24.** అల్లూరి జిల్లా క్షయ రహిత జిల్లాగా ప్రకటించడమే అందరి లక్ష్యమని ఐ.టి.డి.ఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి,జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ తెలిపారు.ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వైద్యారోగ్యశాఖ అధికారులు సిబ్బంది సోమవారం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐ.టి.డి.ఏ కార్యాలయం వరకు క్షయవ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐ.టి.డి.ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి ముఖ్య అతిధిగా పాల్గొని క్షయ వ్యాధి లక్షణాల గురించి వివరించారు క్షయ వ్యాది గ్రస్తుల నుండి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ జేసారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.వ్యాధి గ్రస్తులతో సక్రమంగా ఆరు నెలలు మందులు వాడించాలని చెప్పారు జిల్లాలో 923 మంది క్షయ భారిన పడ్డారని పేర్కొన్నారు జిల్లాలో 17 పంచాయతీలను క్షయ రహిత పంచాయతీలుగా ప్రకటించారని చెప్పారు క్షయ వ్యాధి రోగులకు వైద్య అందించేటప్పుడు వైద్య సిబ్బంది రెండు మాస్కులు ధరించాలని అన్నారు వైద్య సిబ్బందికి క్షయ వాధిపై వర్కుషాపు నిర్వహించాలని సూచించారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

● బాల్య వివాహాలు,విద్యార్థుల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ అవసరం
● కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 24:** బాల్య వివాహాలు,స్కూలు విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు మరియు అధికారులకు ఉపాధ్యాయులకు మాత్రమే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యత కలిగి ఉండాలని,బాల్యవివాహాలను అరికట్టాలని వాటిని ప్రోత్సహించిన వారిపై చర్యలు చేపట్టాలని,ప్రతి విద్యార్థి బడికి వెళ్లేలా చర్యలు చేపట్టి విద్యా సంవత్సరంలో బడికి రాని విద్యార్థులపై ప్రత్యేక చర్యలు చేపట్టి వాటి కారణాలను తెలుసుకోవాలని ఆమె అన్నారు. జీవీఎంసీ జోన్ 2 పరిధి 13వ వార్డు సెక్టర్ ఐదు
అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నివారణ మరియు స్కూల్ పిల్లలు డ్రాపౌట్ నివారణ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలివివాహాలు విద్యార్థులపై
కొరకు ఐసిడిఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది,అంగన్వాడి టీచర్ లు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
ఈ కమిటీ వార్డులో ఉన్న గ్రామ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు.డిస్టిక్ చైల్డ్ లీగల్ అధికారి హనిజ,
సచివాలయం మహిళా పోలీసులు,ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు

## జిమ్ వార్షికోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




**విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 24 :** నగరంలోని వన్ టౌన్ ఏరియాలో గల టౌన్ కొత్త రోడ్ ఏరియాలో మధు జిమ్ ఇనిస్టిట్యూట్ నాలుగో వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని మెగా రక్తదానాన్ని నిర్వహించారు. జిమ్ లో శిక్షణ పొందుతున్న దాదాపు 40 మంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తమ సేవ నిరతీ చాటుకున్నారు. నిర్వాహకుడు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ద్రోణ%శీ%రాజు శ్రీవాత్సవ హాజరై రక్త దాతలను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. చత్రపతి శివాజీ స్వచ్ఛంద రక్తదాన సంస్థ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు మధు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రమం తప్పకుండా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వక్తలు మధు సేవలను ప్రశంసించారు.

# క్షయ వ్యాధి నిర్మూలన





● టీబి, జనరల్, శిశు సంక్షేమ కేంద్రాలను తనిఖీ.
● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి ప్రతాప్.

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24 :** వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి టి న్ ప్రతాప్. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి టిబి ల్యాబ్ తనిఖీ చేశారు దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలున్న రెండు వారాల మించి దగ్గు లక్షణాలు కలిగి ఉంటే దగ్గర్లోని ఆసుపత్రికి వెళ్లి ఉమ్మి పరీక్ష నిర్వహించుకుని, వైద్యులు సహకారంతో క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి నిర్మూలనకు దోహదపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి టి ఎన్ ప్రతాప్ అన్నారు. సోమవారం చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంక, డిప్యూటీ సూపరిండెంట్ చంద్రశేఖర్ లతో కలిసి ప్రాంతీయ ఆస్పత్రిలోని టిబి ల్యాబ్, జనరల్ ల్యాబ్, శిశు సంరక్షణ కేంద్రం తనిఖీ చేసి సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నెలకు ఎన్ని టీబీ కేసులు నమోదవుతున్నాయని, రోజుకు ఆస్పత్రికి తరలివచ్చి ఎంతమంది రోగులు పరీక్షలు నిర్వహించుకుంటున్నారని, శిశు సంరక్షణ కేంద్రంలో పిల్లల బరువు, సమయానికి శిశువులకు వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువును జన్మనిచ్చిన తల్లికి పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, శిశు సంరక్షణ కేంద్రం పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రోగులకు వైద్యాధికారులు నిరంతరంగా అందుబాటులో ఉండి ప్రేమతో రోగులను పరీక్షించి వైద్య సేవలు అందిస్తే రోగికి శోకిన వ్యాధి తొందరగా తగ్గుముఖం పడుతుందన్నారు. అనంతరం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని సిబ్బంది నిర్వహించ తలపెట్టిన ర్యాలీలో హాజరై క్షయ వ్యాధి ప్రమాదకరం కాదని వైద్యాధికారులు సూచనలతో క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయా వ్యాధి తొందరగా తగ్గుముఖం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి, ఎంపీహెచ్ఈఓ జాన్సన్, ఎంపీహెచ్ఎస్ ఎస్ శాంతమణి, ఏఎన్ఎంలు కే విజయలక్ష్మి, ఎస్ వరలక్ష్మి, ఎల్ లక్ష్మమ్మ, పెంట కుమారి, డి వెంకటరమణమ్మ, ఎంఎల్ హెచ్ పి లు ఈ లక్ష్మి, పావని, హెల్త్ అసిస్టెంట్స్ ప్రకాష్, లక్ష్మణ్, నెహ్రూ, సత్యరావు, ఆశా కార్యకర్తలు, ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతవరంలో సత్య సాయి బాబా 100 వ జన్మదిన వేడుకలు

● ఉచిత నేత్ర వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్
● డాక్టర్ పి. రవి ప్రసాద్





**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 24 :** మండలంలోని అనంతవరం గ్రామంలో గ్రామ సేవ జోన్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.స్వామివారి సామూహిక దివ్య వ్రత ములు దీనిలో 40 మంది మహిళలు పాల్గొన్నా రు. అదే గ్రామంలో రామాలయంలోపూజ చేసిన డాక్టర్ పి. రవి ప్రసాద్ విశాఖపట్నం జిల్లా స్టడీ సర్కిల్ ఇన్చార్జి ఉచిత నేత్ర వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ విశాఖపట్నం వారి సహా య సహకారాలతో ఈ సందర్భంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు 75 మంది ఆప రేషన్ పడినవారు 22 మంది శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఏర్పాటు చేశారు. అనంత వరం గ్రామంలో పురి వీధుల్లో స్వామివారి పల్లకి ఉత్సవము నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఏ రాంప్రసాద ఆంధ్రప్రదేశ్ తెలంగాణ పూర్వ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్
డాక్టర్ పి.రవి ప్రసాద్ విశాఖపట్నం జిల్లా స్టడీ సర్కిల్ ఇంచార్జ్ ఎం.వి.సత్య సాయి కుమార్ జోనల్ కోఆర్డినేటర్. డి.అప్పల రాజు కన్వీనర్ గొల్లలపాలెం భజన మండలి. కన్వీనర్ ఎల్ వి చందర్రావు జి ఎర్రి బాబు పంచాయతీ వైస్ స ర్పంచ్ సత్యనారాయణ. ఎస్ వెంకట్రావు తదిత రులు పాల్గొన్నారు.

## 85వ వార్డులో ముస్లింల ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పల్లా



**గాజువాక :పెన్ పవర్, మార్చి 24:** మహా విశాఖ నగరపాలక సంస్థ85 వార్డులో అగనపూడి ఫార్మాసిటీ కాలనీలో ఇబ్రహీం మసీద్ ఆధ్వర్యంలో నూర్ భాషా సొసైటీ అన్ని జిల్లాల ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు
పల్లా శ్రీనివాసరావు , వార్డు నాయకులు కర్రి దశందరు, స్థానిక కార్పొరేటర్ ఇల్లప్ప ప్రసాదు, గోమడ వాసు, మైనార్టీ నాయకులు హాఫిజ్, 70 అవార్డు మైనార్టీ నాయకులు రెహమాన్ , ఇబ్రహీం మసీదు రెహ్మాన్ , పెద్దలు మైనార్టీ నాయకులు, ఇస్మాయిల్ , జిల్లా నాయకులు బాబ్జి , తెలుగుదేశం నాయకులు, రతన్ కాంత్ ఫార్మాసిటీ కాలనీ మైనార్టీ నాయకులు, జనసేన నాయకుడు వాసు , తదితరులు ఇఫ్తార్ లో పాల్గొన్నారు, ముస్లిం సోదరులను ఉద్దేశించి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో పాలుపంచుకున్నందున అందరి పైన అల్లా దువా ఉండాలని, ముస్లిం సోదరులందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## పబ్లిక్ ,ప్రైవేట్,పీపుల్ పార్టనర్స్ షిప్ కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్, మార్చి 24:** జివియంసి 87వ వార్డు వడ్లపూడి సచివాలయం నందు పబ్లిక్ ప్రైవేట్పార్టనర్ పీపుల్ పార్టనర్ షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పై స్థాయిలో ఉన్న వారు ద్వారా దిగువ అట్టడుగు స్థాయి 20% వారికి ట్రస్టుల ద్వారా సహాయపడడానికి ప్రభుత్వం సర్వే ద్వారా అర్హులని గుర్తిస్తుందని. వడ్లపూడి సచివాలయం పరిధి లో అర్హులైన వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయ రామ రాజు,జిల్లా నాయకులు కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, కణితి ఈశ్వరరావు, దాలయ్య, గండేపల్లి రాము, పోతల కృష్ణ,ఏటీయన్ మూర్తి,కళ్యాణ్ చక్రవర్తి,సచివాలయం సిబ్బంది, ఆర్పీలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విబి.అగ్రహారంలో కమనీయంగా శివపార్వతుల కళ్యాణం....



**నాతవరం, పెన్ పవర్ (మార్చి 24):** సకల జన ధన ధాన్య సిధ్యర్థం శ్రీ శివ పార్వతుల కళ్యాణం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వీరభూపతి అగ్రహారంలో సోమవారం కమనీయంగా నిర్వహించారు.గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల 15 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకూ జరుగుతున్న చండీ సహిత మహా మృత్యుంజయ శ్రీరుద్రయాగంలో భాగంగా పదవ రోజున 350 కలశాలతో గ్రామంలో ఊరేగింపు జరిపి మహా శివుడికి విశేషమైన అభిషేకాలు చేసి అనంతరం రాత్రి శైవ ఆగమ పండితులచే జరిగిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర కళ్యాణం కార్యక్రమానికి ఏడిద బ్రహ్మ లింగ స్వామి,ఏడిద నాగేశ్వరశర్మ,చంద్రమౌళి ప్రభాకర సత్యనారాయణ శర్మలు ఆధ్వర్యం వహించారు. మంగళ వారం సర్వ జన ఆరోగ్యం కోసం శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి జరిపించనున్నట్లు,బుధవారం పూర్ణాహుతి జరుపబోతున్నట్లు పరిసరాల ప్రజలంతా ఈ వేడుకలలో పాల్గొని చూసి తరించాలని నిర్వాహకులు తెలియజేసారు.ప్రతీ రోజు కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ జరిపిస్తున్నట్లు వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషంగా వచ్చి పాల్గొన్నారు.

## జక్కంపూడి రాజాకు స్వాగతం పలికిన దొడ్డి కిరణ్



**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 24 :** విశాఖపట్నంలో పరియాతన భాగం రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ జక్కంపూడి రాజాకు డీకే ఫౌండేషన్ అధినేత, విశాఖ జిల్లా యూత్ ప్రెసిడెంట్ దొడ్డి కిరణ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జక్కంపూడికి శాలువ కప్పి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సౌత్ యూత్ ఇంచార్జ్ తాడి రవి కుమార్, సూరిశెట్టి గణేష్, శ్రీనివాస్ శ్యామ్ ఉమా, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సంచలనం రేపిన సజీవ దాహనం కేసు.



**అరకులోయ పెన్ పవర్ 24:** అరకులోయ మండలం లోతేరు పంచాయతీ, డుంబ్రిగూడ గ్రామంలో ఆడారి డొంబు సజీవ దహనం కేసులోని ముద్దాయిలను అరకు పోలీసులు 48 గంటల్లో అరెస్టు . డీఎస్పీ షేక్ సహద్ ఆహమ్మద్.పాడేరు డిఎస్పీ శివాటాజ్ అహ్మద్ తెలిపిన వివరాలు ప్రకారం అరకు మండలం, లోతేరు పంచాయతీ డుంబ్రిగూడ గ్రామంలో సుమారు 16 ఇల్లు ఉంటాయని, ఒకే కుటుంబానికి చెందిన వారిని, సుమారు 6 నెలల క్రితం వరకు వారందరూ బాగున్నారని, ఆరు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన అడారి సోహిత అనారోగ్య కారణంగా పురుగుల మందు తాగి చనిపోయిందని, అప్పటినుండి వారి మధ్య కలహాలు మొదలయ్యాయి. ఆడారి డోంబు (మృతుడి)కి చిల్లంగి చేసే శక్తి ఉందని అడారి అర్జున్, సింహాద్రి, హరికృష్ణ, గానీ, సీతన్న, గురునాథ్, చంద్రరావు, కమల మాణిక్ భావించారని, వారి ఇరువురు మధ్య గొడవలు జరగగా గ్రామ పెద్దలు వారి మధ్య సయోధ్య కుదిరిచ్చినారు. కానీ అప్పటినుండి వారి గ్రామంలో ఎవరికీ ఆరోగ్యం బాగోలేకపోయినా ఎవరైనా చనిపోయిన సదరు అడారి డొంబునే అనుమానిస్తూ ఉండేవారు. సుమారు రెండు వారాల క్రితం అడారి అర్జున్ భార్య నీలిమ ఆరోగ్యం బాగోలేక విజయనగరంలో ట్రీట్మెంట్ పొందుతూ మృతి చెందారని, దానితోపాటు ఆడారి డొంబు మృతి చెందిన రోజున అనగా 21మార్చి 2025 న అడారి గురునాథ్ కమల కొడుకైన రామనాయుడికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో వీటన్నింటికీ కారణం ఆడారి డొంబు వారందరూ చిల్లంగి పెడుతున్నారని, ఇలా ఒక్కొక్కరికి చిల్లంగి పెట్టి వారందరినీ చంపిస్తాడని భావించి 21మార్చి 2025 సాయంత్రం 6.00 గంటల సమయంలో తరువాత పైన తెలిపిన వ్యక్తులందరూ డోంబు దగ్గరికి వెళ్లి గొడవ పెట్టుకుని అతనిని కర్రలు, రాళ్లు చేతులతో కొట్టి అప్పటికి చనిపోకపోవడంతో వారిలో ఒకరైన అడారి సింహాద్రి ప్రక్కన ఉన్న కిక్కటిగూడా నందు రెండు లీటర్ల పెట్రోల్ తీసుకొని వచ్చి దెబ్బలు తగిలి స్పృహ కోల్పోయి ఇంటి ముందర పడి ఉన్న అడారి డొంబు మీద ఆ పెట్రోల్ ని వేసి నిప్పు ముట్టించగా, డొంబు భార్య కూతురు సదరు మంటలను ఆర్పి వేయగా, అప్పటికి డొంబు మృతి చెందకపోవటంతో తలమీద రాయితో కొట్టి చంపి పైన తెలిసిన వ్యక్తులందరూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. తరువాత మృతిపై కేసు రిజిస్టర్ చేసి ముద్దాయిల కోసం ప్రత్యేక టీములను నియమించి నిన్న మొత్తము 9 మంది ముద్దాయి లలో ఎనిమిది మందిని అరెస్టు చేసినారు . వీరిలో ఇద్దరు ఆడవాళ్లు ఉన్నారు. పాడేరు డిఎస్పీ మాట్లాడుతూ గడిచిన కాలంలో అరకు సర్కిల్లో ఏడు మర్డర్లు చిల్లంగి నెపంతో జరిగినాయని వీటిలో చాలా కేసుల్లో ముద్దాయిలు కి జీవిత ఖైదు విధించాలని తెలిపినారు. ప్రజలందరూ ఇటువంటి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే సరైన వైద్యము పొందాలి తప్ప గురూజీలు, స్వాముల చుట్టూ తిరిగి మూడనమ్మకాలను నమ్మి ఒకరితో ఒకడు గొడవలు పడవద్దని తెలిపినాడు. ప్రజలలో ఇటువంటి మూఢనమ్మకాలను వ్యాప్తి చేస్తున్న వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని చెప్పినారు. ప్రజలలో ఇటువంటి మూడనమ్మకాల పై భయము పోగొట్టిందుకు మిగిలిన డిపార్ట్మెంట్స్ తో కోఆర్డినేట్ చేసుకొని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపినారు ఈ కార్యక్రమంలో అరకు సర్కిల్ సిఐ ఎల్. హిమగం, అరకు ఎస్ఐ జి.గోపాల్ రావు, అనంతగిరి ఎస్సై డి. శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నాడు.

## నూతన రైల్వే జోన్ నిర్మాణం పై వాకబు

- గయ కు విశాఖ నుండి రెగ్యులర్ ట్రెయిన్ నడపాలని ప్రతిపాదన
- విశాఖ రైల్వే నూతన డి.ఆర్.ఎం లలిత్ బొహ్రా తో
- బి.జె.పి మాజీ ఎం.పీ జీ.వీ.ఎల్.భేటీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 24** :బిజెపి మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విశాఖ డిఆర్ఎం లలిత్ బోహ్రా ను కలిసి అభినందించారు..ఈ సందర్భంగా కొత్తగా నిర్మాణం ఔతున్న విశాఖ రైల్వే జోన్ భవన ని ర్మాణ తీరు పై వాకబు చేసారు.ఈ సందర్భం గా జీవీఎల్ ఆధ్వర్యంలో రాజస్థాన్, బీహార్,మరి యు హర్యానాలకు చెందిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు కలిసి రైల్వేకి సంబంధించిన అనేక సమస్యలను డి.ఆర్.ఎం.కి తెలియచేయడం జరిగింది.ఈ సందర్భంగా తాను గతంలో విశా ఖ నుండి కాశీకి ప్రత్యేక రైలును ఏర్పాటు చే యించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రస్తుతం విశాఖ నుండి గయా రైలును రెగ్యులర్ చేయా లని, తద్వారా గయలో పితృదేవతలకు పిండ ప్రదానాలు చేయుటకు అధిక సంఖ్యలో వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రజలకు, మరియు విశాఖ నుండి వారి స్వస్థలాలకు వెళ్లే ఇతర రాష్ట్రాల ప్రజలకు ఇది అత్యంత ఉపయుక్తంగా ఉంటుం దని జీవీఎల్ డిఆర్ఎం కు తెలియజేశారు.వీటి తోపాటుగా విశాఖపట్నం నుంచి జోధ్పూర్ కు ప్రయాణించే రైలు ప్రతిరోజు ప్రయాణించే విధం గా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అం తేగాక ప్రస్తుతం నిజాముద్దీన్ వరకు మాత్రమే ప్రయాణిస్తున్న సమతా ఎక్స్ప్రెస్ ను హర్యానా లోని హిస్సార్ వరకు పొడిగించాలని కోరడం జరిగింది.
ఈ సమావేశంలో జీ.వీ.ఎల్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు పరుశురామరాజు మరియు గాజువాక కన్వీనర్ కెఎన్ఆర్ మరియు హర్యా నా, బీహార్, రాజస్థాన్ కు చెందిన వివిధ రాష్ట్రా ల వ్యక్తులు పాల్గొనడం జరిగింది

## రైతులకు అవగాహన సదస్సు

- చింతపల్లి ప్రాంతీయ పరిశోధన వ్యవసాయ స్థానం
- కృషి విజ్ఞానకేంద్రంఆధ్వర్యంలో
- మొక్కల రకాల పరిరక్షణ
- మరియు రైతు హక్కుల చట్టంపై అవగాహన.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24:-** చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈరోజు మొక్కలు రకాల పరిరక్షణ మరియు రైతుల హక్కుల చట్టం-2001 పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా అన్నారు. 25వ తేదీ మంగళవారం జరగబోయే ఈ కార్యక్రమాన్ని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గిరిజన ప్రాంత మండలాల నుంచి రైతులు స్వచ్ఛంద సంస్థలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఆహ్వానించినట్లుగా తెలిపారు.
మన సాంప్రదాయ రకాలను నమోదు చేసుకోవడం మరియు అందువల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం గురించి ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సీనియర్స్ శాస్త్రవేత్త డాక్టర్ కుర్రా శైలజ తెలిపినారు

## ఆక్రమణకు గురైన రామాలయం భూములు విడిపించాలి

- ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో వినతి పత్రం అందించిన ఆలయ కమిటీ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 24.**మండల కేంద్రంలో గల రామాలయం భూములు ఆక్రమణకు గురైందని, అక్రమణదారుల నుండి భూములను సర్వే చేసి విడిపించాలని మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఒక వినతి పత్రం వచ్చినట్లు మండల ఎంపీడీవో సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కించాయిపుట్ పంచాయితి, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల రామాలయ ఆలయ కమిటీ సభ్యులు గుడికి సంబంధించి మొత్తం విస్తీర్ణం 32సెంట్లు ఉందని, కాని అవి ఆక్రమణకు గురై అందులో 16సెంట్లు మాత్రమే ఉందని, గుడికి సంబంధించిన భూములు సర్వే చేసి ఆక్రమణదారుల నుండి విడిపించాలని వినతి పత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. గుడికి సంబంధించి భూములు ఆక్రమణకు గురై ఉంటే సర్వే చేసి ఆలయ కమిటీకి భూములు అప్పగించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి సోమవారము మండలస్థాయిలో మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తామని, మండల అధికారులు కార్యక్రమంలో తప్పక హాజరు కావాలన్నారు. మీ కోసం కార్యక్రమానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన వారిలో జి ఉదయ్ కుమార్, ఏ కిరణ్ కుమార్, ఎస్ జనార్ధన్, కె ఉపేంద్ర, మురళీ తదితరులు ఉన్నారు.

## క్షయ రహిత జిల్లాగా ప్రకటించడమే లక్ష్యం




జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా

**పాడేరు,పెన్ పవర్ మర్చి 24.**అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా పత్రిక విలేకరుల సమావేశంలో
మాట్లాడుతూ క్షయ వ్యాధి గురించి చర్చించాలని చెప్పారు.సకాలంలో క్షయ వ్యాధిని గుర్తించి పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తే పూర్తిగా నయమవుతుందన్నారు. రెండు వారాలకు పై బడి కఫంతో కూడిన దగ్గు వస్తే క్షయ పరీక్షలు చేయించాలన్నారు. క్షయ వాధి నివారణకు సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి ఉత్తమ సేవా దృవపత్రాలను పంపిణీ చేసారు ముందుగా టీవీ బ్యాక్టీరియాని కనిపెట్టిన రాబర్ట్ కాచ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు రాబర్ట్ కోచ్ 1882 మార్చి 24న టీవీ బ్యాక్టీరియాను కనిపెట్టారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐ.టి.డి.ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వేంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల మైక్రోబయాలజీ హెచ్.ఓ.డి శ్రీకాంత్ రెడ్డి,పల్మనాలజిస్ట్ డా. ప్రియాంక దర్శిని,ఎస్పి.ఎన్ డా.వివేక వర్ధిని, డిటిసి మెడికల్ ఆఫీసర్ డా. సత్యనారాయణమ్మ, కో ఆర్డినేటర్ సంధ్య,డాట్స్ సూపర్ వైజర్ రామరాజు, వైద్య సిబ్బంది,ఎ.ఎన్.ఎం ట్రైనింగ్ సెంటర్ ట్రైనీ ఎ.ఎన్ ఎం.లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 24 :** శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

### రాష్ట్రాన్ని ప్రపంచ విద్యా కేంద్రంగా మార్చాలని

## ఉత్తరాంధ్రలో జార్జియా నేషనల్ యూనివర్సిటీ

నారా లోకేష్ కృషి అభినందనీయం

టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి ప్రణవ్ గోపాల్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 24.** :రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత విద్యని మరింత బలోపేతం చేసేందుకు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారని టి న్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. సుమారు రూ. 1300 కోట్ల పెట్టుబడితో ఉత్తరాంధ్రలో జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు నారా లోకేష్ నేతృ త్వం లో ఒప్పందము చేసుకున్నారనితెలిపారు. ఇలా జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఉత్తరాం ధ్రలో నెలకొల్పటంతో విద్య ప్రమాణాలు మెరు గుపడి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచ విద్యా కేంద్రంగా మార్చాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, ఆయనకు రాష్ట్ర విద్యార్థి లోకం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మని తెలిపారు

## శ్రీ స్వామివారి అన్న ప్రసాదానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 24 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం, 24 మార్చి సోమవారం శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు విశాఖపట్నం, శివాజీపాలెం చెందిన దువ్వి అప్పారావు అరుణ సాయి, దువ్వి సన్యాసిరావు సీతమ్మలు పి.ఆర్.ఓ ఆఫీస్ నందు గల డొనేషన్ కౌంటర్ నందు ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి సివివి పద్మనాభరాజు, సీనియర్ సహాయకులు సూర్యనారాయణకు స్వామివారి నిత్యా అన్న ప్రసాదమునకు ఒక లక్ష 116 రూపాయలు చెక్కు రూపంలోఅందించారు. వీరికి స్వామివారి దర్శనము అనంతరము వేద పండితుడిచే వేద ఆశీర్వచనము స్వామివారి ప్రసాదాలను అందించారు.

## నూకాంబిక అమ్మవారి జాతరకు విస్తృత ఏర్పాట్లు



**భీమిలి,పెన్ పవర్, మార్చి 24 :** నగరంలోని పాత డైరీ ఫారం వెటర్నరీ కాలనీలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర వేడు కలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరిసర ప్రాంతాల గ్రామదేవతగా పూజలు అందుకుంటు న్న అమ్మవారి జాతర వేడుకలు మంగళవారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కొత్తమావా స్య శనివారం అమ్మవారికి విశేష పూజలతో పా టు అత్యంత వైభవంగా జాతర నిర్వహించను న్నట్లు వారి పేర్కొన్నారు. కోలాటం, గరిడీ పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించు కుని అమ్మ కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అనే మాయలో పడకండి

- క్రికెట్ బెట్టింగ్ లకు దూరంగా ఉండండి
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచన



**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 24 :** తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం అనే మాయలో పడకండని, క్రికెట్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. ఐపీఎల్, టి20 క్రికెట్ మ్యాచ్ లను ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను మోసగించేందుకు క్రికెట్ బెట్టింగ్ ముఠాలు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయన్నారు. తక్కువ పెట్టుబడి పెట్టి, ఎక్కువ లాభాలు సాధించవచ్చు అనే ఆశ చూపిస్తూ ఈ ముఠాలు ఎందరో యువతను, సామాన్యులను ఆర్థికంగా నాశనం చేస్తున్నాయన్నారు. ఇటీవల క్రికెట్ బెట్టింగ్ యాప్స్ వల్ల, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో అనేకమంది అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, చట్టవిరుద్ధమైన ఈ బెట్టింగ్ యాప్స్ ప్రభావంతో కొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసులు ఇటువంటి క్రికెట్ బెట్టింగ్ ముఠాలను అణచివేసేందుకు ప్రజలు సహకరించాలని, సమాచారం స్థానిక పోలీసులకు గాని లేదా డయల్ 100/112 అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. ముందుగా చిన్న మొత్తంలో గెలిచేలా చేసి నమ్మకాన్ని పెంచుతారు. తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తారు. ఓడిపోయాక డబ్బు తిరిగి పొందేందుకు మరింత పెట్టుబడి పెట్టాలని మభ్యపెడతారు. అప్పులు తీసుకునే స్థితికి వచ్చి, తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసేవరకు వదలరు. పరిమితి దాటి అప్పులు పెరిగితే బెట్టింగ్ ముఠాలు, లోన్ యాప్ ప్రతినిధులు కుటుంబసభ్యులను వేధిస్తారు. తీవ్ర ఒత్తిడితో కొందరు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి చేరుకుంటున్నారు. నకిలీ అకౌంట్లు, నకిలీ యూపీఐ లావాదేవీలు అసలు నిర్వాహకులు కనిపించరు. సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్లను ఉపయోగించి ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తారు. ఇతరుల ఖాతాలను ఉపయోగించి డబ్బు మళ్లింపు చేయడం చట్టపరంగా నేరం.

చట్టవిరుద్ధమైన మార్గాల్లో నడుస్తున్న యాప్స్ వెనక పెద్ద ముఠాలు ఉన్నాయని గుర్తించాలన్నారు. ఎవరూ ఉచితంగా డబ్బు ఇవ్వరు కష్టపడి సంపాదించిందే నిజమైన సంపాదన. బెట్టింగ్‌లో పెట్టిన డబ్బు తిరిగి వచ్చే అవకాశం తక్కువన్నారు. ఓడిపోయినవారు మళ్లీ అదే తప్పు చేయకుండా ఉండలేరు, ఇది వ్యసనంగా మారుతుంది.

ఆర్థిక నష్టమే కాదు, కుటుంబ పరువు పోయేలా బెట్టింగ్ ముఠాలు వేధిస్తాయి. కుటుంబ సభ్యులను ఒంటరిగా మారుస్తూ మరణం వైపు నడిపిస్తుంది. ఈజీ మనీ మాయలో పడకండి శ్రమించిందే శాశ్వత సంపాదనన్నారు. అప్పుల కోసం అనాగరిక మార్గాలను ఆశ్రయించకండి చట్టబద్ధమైన మార్గాలను వినియోగించుకోండి. సోషల్ మీడియా ప్రకటనలు నమ్మొద్దు, అవి చాలా వరకు మోసపూరితమైన లింకులే, ప్రభుత్వ అనుమతి లేని బెట్టింగ్ యాప్స్ వాడడం నేరం, చట్ట ప్రకారం శిక్షార్హం. మీ పిల్లలు, స్నేహితులు బెట్టింగ్ వైపు మొగ్గు చూపితే వారికి అవగాహన కల్పించండి. నిజమైన సంపాదన మీ శ్రమ, నైపుణ్యం, తెలివితేటలపై ఆధారపడి ఉంటుందన్నారు.

బెట్టింగ్ మాయలో పడకుండా, చట్టబద్ధమైన మార్గాల్లో జీవనం సాగించండి. మీ కుటుంబాన్ని, భవిష్యత్తును కాపాడుకోవడానికి బెట్టింగ్ యాప్స్‌కు వీలైనంత దూరంగా ఉండి, మీ భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌కు తావు లేదు. ప్రజలను మోసం చేసే వారిని ఉపేక్షించబోమని, క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. యువత ఈ మాయలో పడకుండా, తల్లిదండ్రుల ఆశలను నాశనం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 24 :** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 30 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి వారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన అవసరం

- వైద్యాధికారులు శ్యాంసుందర్, గీతాంజలి.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 24.** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని సోమవారం వైద్యాధికారుల బృందం నాలుగు రోడ్ల కూడలి వద్ద భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంలో వైద్యాధికారులు శ్యాంసుందర్, గీతాంజలి మాట్లాడుతూ.. క్షయ వ్యాధి మైకోబ్టీరియం క్యూబర్ గ్లోసిస్ అనే బ్యాక్టీరియా జెర్మ్స్ వల్ల వస్తుందని అన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రెండు వారాలుగా మించి దగ్గు, బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరం, ఎడతెరిపిలేని దగ్గు ఉంటే, అది క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. క్షయ వ్యాధి సోకిన ఆరు నెలలు క్రమం తప్పకుండా వైద్యాధికారుల సూచన మేరకు మందులు వాడాలని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు, ఆస్పత్రిలోని ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. 2024 నవంబర్ ఒకటవ తేదీ నుండి క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం 6000 రూపాయలు అందిస్తుందన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు స్వచ్ఛత సరైన వైద్యం పోషకాహారం తీసుకున్నట్లయితే క్షయవ్యాధి నిర్మూలించవచ్చు అన్నారు. క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం క్యూబర్ క్యూలైసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా సంభవించి అంటువ్యాధి అన్నారు. క్షయ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు గాని తుమ్మినప్పుడు గాని, గాలి ద్వారా ఎదుటివారికి వ్యాధి సోకుతుందని వైద్యాధికారులు తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు, కిలగాడ, లబ్బూరు, వైద్యాధికారులు శ్యాం ప్రసాధ్, పి శిరీష, టీబి సూపర్వైజర్, సిహెచ్ మూర్తి, విస్తారనాధికారి, కె సుబ్రహ్మణ్యము, హెల్త్ సూపర్వైజర్, సిహెచ్ వేదావతి, కృష్ణవేణి, ఆప్తమిక్, కిషోర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు








**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 24 :** జీవీఎంసీ 92వ వార్డ్, వెంకటపురం, గోపాలపట్నం నందు ఎల్జి ఇండియా సి ఎస్ ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ కాంప్ ను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకము శెట్టి గణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు ఉచిత మెడికల్ కాంప్ నిర్వహించడమే కాకుండా ఎల్జి పాలిమర్స్ యాజమాన్యానికి ఇండోస్, హాస్పిటల్ ప్రతినిధులుకు, డాక్టర్లు లకు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్.





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 24 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్. స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె .సుబ్బారావు ధ్వజ స్తంభము వద్ద ఆహ్వానం పలికి, ఆలయ అర్చకులు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం, తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. అనంతరము మంత్రి ఆలయ ఈవో టూరిజం అధికారులతో కలిసి ప్రసాద్ స్కీమ్ పనులను పరిశీలించారు. వీరితో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, టూరిజం ఈఈ రమణ, ఏఈఓ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు





## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సీపీఎం పార్టీ మండల కార్యదర్శి : పాంగి ధనుంజై






**చింతపల్లి పెన్ పవర్ మార్చి 24 :** గిరిజన ప్రజల స్థానికసమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో ర్యాలీ, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు నుండి ఆ పార్టీ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజాచైతన్య యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని అందులో భాగంగానే ఈ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కొక్కోలాలుగా ఉన్న సమస్యలు తెలుగులోకి వచ్చాయని అన్నారు. శతాబ్ద కాలం కావస్తున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజన గ్రామాలకు మౌలిక సౌకర్యాలకు నోచుకునే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో సరైన రోడ్డు సదుపాయాలు లేని ప్రాంతాలు ఉన్నాయని అనారోగ్యం వస్తే వాహనాలు రాకపోకలు లేక గోలీమార్లు పెరుగుతున్నాయని అమాయక గిరిజనులు చనిపోతున్నారు ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. మంచినీరు లేక అలమటిస్తున్న గ్రామాలు అనేకం ఉన్నాయని తక్షణమే వాటిని పరిష్కారం చేయాల్సిన ప్రాథమిక బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అంతేకాకుండా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని అంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. అది కాకుండా ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కూలీలకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లుల బకాయిలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పి వీ టీ జీ లకు ఇస్తున్న పి ఎం జే వై ఇళ్ళ నిర్మానానికి మరియు మిగతా ఇతర గిరిజనులకుకూడా ఇస్తున్న ప్రభుత్వ ఇళ్లకు 10 లక్షల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాలుగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను రద్దు చేయాలని 32 గ్రామాల ప్రజలు గిరిజనులు పోరాడుతున్నా ప్రభుత్వం ముందుకు వెళ్తుందేతప్ప అనుమతుల రద్దుచేయకుండా గిరిజనులకు రాబోయే కాలంలో ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇదే తీరులో ప్రభుత్వం ముందుకు వెళితే పెద్దఎత్తున గిరిజనులతో ఉధృతమైన పోరాటాలు చేయకతప్పదని అన్నారు. కూటమి ప్రభుత్వం అనేక వాగ్దానాలతో ప్రభుత్వం ఏర్పాటుచేసుకున్న తర్వాత వాగ్దానాలను గాలికి వదిలేసిందనిఎద్దేవా చేశారు. తక్షణమే ప్రభుత్వ హామీలు అమలుకు చర్యలు తీసుకోవాలని, ప్రజాసమస్యలు పరిష్కారం చేయాలని,గిరిజన ప్రాంతంలో జీ ఓ నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1/70 చట్టం అమలుకు కృషిచేసి గిరిజనుల భూములకు రక్షణకల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు సాగిన చిరంజీవి స్థానిక సమస్యలపై పాల్గొన్న ప్రజలు మంచినీటి సమస్యపై ఎక్కువ మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 26 న అరకు ఐ.టి.ఐ కళాశాలలో మెగా జాబ్ మేళా

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి రోహిణి

**పాడేరు,పెన్ పవర్ మర్చి 24.** అల్లూరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అరకు ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణం ఈ నెల 26 న బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి రోహిణి పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఈ జాబ్ మేళాలో మదర్,ఫాదర్ హెల్త్ కేర్ సర్వీసెస్,రిలయబుల్ నియో స్పేస్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్,రిలయబుల్ ఫైర్, సేఫ్టీ,సర్వీసెస్ లో 164 పోస్టు వున్నట్లు తెలిపారు.దీనికి పదవ తరగతి,(జి.ఎన్.ఏం,ఏ.ఎన్. ఏం) ఏదైనా డిగ్రీఉత్తీర్ణులై అభ్యర్థులు హాజరు కాగలరని తెలిపారు.ఆసక్తి వున్న 18 నుండీ 40 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతీ యువకులు స్థానిక అరకు లోయ ఐ.టి.ఐ కళాశాలలో హాజరు కాగలరని తెలిపారు. యువతీ,యువకులు చదువుకున్న ధ్రువ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు (9491057527, లేదా 9949927899), నెంబరులను సంప్రదించ వచ్చని తెలిపారు.




DEPARTMENT OF SKILL DEVELOPMENT & TRAINING
GOVERNMENT OF ANDHRA PRADESH
Alluri Sitharama Raju District-Monthly Jobmela

| S.No | Company Name | Jobrole | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Mother & Father Home Health Care Services | Nursing Staff | GNM,ANM | Vizag | 18000/- to 20000/- | 10 | Female | Above 18 Yrs |
| | | Care Takers | 10Th, Inter | Vizag | 17000/- | 50 | Female | Above 18 Yrs |
| 2 | Reliable neo space tech pvt.Ltd | Picker &Loader | 10th | Hyderabad | 17000/- | 100 | Male | Above 18 Yrs |
| 3 | Reliable fire & safety services | Sales/Marketing Executive | Any Degree | Parawada | 15000/- +TA/DA+Incentives | 3 | Male | Above 25 |
| | | Assistant Manager | Any Degree with 2yrs exp | Parawada | 25000/- +TA/DA+Incentives | 1 | Male/Female | Above 25 |

Registration Link: https://naipunyam.ap.gov.in
Please Contact: -9949927899
Venue:Govt.RITI College, Arakuvalley
Date:26Th, Mar 2025-Wednesday



# ఇఫ్తార్ విందులో మతాల ఆత్మీయ కలయిక






- హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ భాయీ భాయి
- రంజాన్ మాసాన్ని
- పురస్కరించుకుని మసీదులో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 25:-** స్థానిక మసీదులో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినకులమతాలకు అతీతంగా సుహృద్భావ వాతావరణంలో హిందూ ముస్లిమ్ క్రిస్టియన్ భాయీ, భాయి అంటూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అన్ని కులాలు, అన్ని మతాల వారిని ఆహ్వానించడం సంతోషించ దగ్గ శుభ పరిణామమని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ముస్లిమ్ లు గడచిన కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఆత్మీయ ఇఫ్తార్ విందు కలయిక కార్యక్రమంలో భాగంగా స్థానిక మజీద్ లో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిమ్ లు ఏర్పాటు చేసిన ఆత్మీయ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ కుర్మారావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, జీ కే వీధి ఎంపీపీ కుమారి లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ఇమ్రాన్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒక్కటేనని చాటిచెప్పే ఇటువంటి ఆత్మీయ కలయికలలో పాల్గొనడం వలన కుల, మతాల మధ్య సుహృద్భావ వాతావరణ ఏర్పడుతుందన్నారు. కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనాప్పటికీ మానవులంతా సమానమే అని చాటిచెప్పే పర్వదినాలు అన్ని మతాలలోనూ ఉన్నాయన్నారు. ముఖ్యమైన పర్వదినా లన్నింటిలో ఆత్మీయంగా కలుసుకోవడం వలన మానవుల మధ్య భేదాభిప్రాయాలు తొలగిపోయే అవకాశం ఉందన్నారు. మంచిని స్వాగతించు... చెడును ద్వేషించు అనే సూక్తితో ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం ఎస్సై వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ కూర్మా రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సెయింట్ ఆన్స్ ప్రిన్సిపాల్ రేణు, తదితర వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ఇమ్రాన్ షరీఫ్ మాట్లాడుతూ బిన్న సంస్కృతులు, బిన్న సాంప్రదాయాలకు నిలయం భారతదేశ అన్నారు. రెప్పపాటు జీవితం కోసం మానవులు రేయింబవళ్ళు ఆరాట పడుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో భగవంతుని నామస్మరణ చేసేందుకు సమయం వెచ్చించలేని స్థితిలో నేడు మానవాళి మునిగిపోయిందన్నారు. ప్రపంచంలో శాంతి చేకూరాలంటే ఒకరినొకరు అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఒకరి మతాన్ని గురించి ఒకరికి సదాభిప్రాయం ఉండాలి. సదాభిప్రాయం లేనప్పుడే సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ముస్లింలు రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ తరహాలోనే హిందువులు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన పంచే షడ్రుచుల ఉగాది పచ్చడిని వారితో కలసి తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా క్రిస్మస్ ను పురస్కరించుకొని క్రిస్టియన్లు డిసెంబర్ 25 నుంచి జనవరి 1 వరకు నిర్వహించే కార్యక్రమాలలోనూ తామంతా భాగస్వాములమై వారందించే తేనీటి విందులను ఆత్మీయంగా స్వీకరిస్తామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక, వైద్యులు రుక్మిణి, లావణ్య, సాయి కృష్ణ, సెయింట్ ఆన్స్ సిస్టర్స్, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమంత్ కుమార్, వినాయకరావు, తెదేపా సీనియర్ నాయకుడు బేతాళుడు, అధిక సంఖ్యలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన గ్రామస్తులంతా హాజరై సహ పంక్తి భోజనాలు ఆచరించారు. ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన వెంటనే కులమతాలకతీతంగా హాజరైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ముస్లిం కమిటీ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 9 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, మార్చి 24** : జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 9 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 6, ఈఈకి 2, ఏ ఎమ్ హెచ్ ఓ 1, వచ్చాయి. ఫిర్యదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే ప్రత్యేక ప్రార్ధనలు

- రాష్ట్ర అభివృద్ధికి కాంక్షించే విధంగా ప్రత్యేక ప్రార్ధనలు జరపమనీ
- ఇఫ్తార్ విందులోఎమ్మెల్యే గణబాబు





**ములగాడ, పెన్ పవర్, మార్చి 24** :జీవీఎంసీ పరిధి 63వ వార్డ్ క్రాంతి నగర్ గ్రామం లో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులు అందించే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనస భ్యులు ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. మత పెద్దలు స్వాగతం పలుకుతూ ఆయనను సత్కరించారు. అనంతరం నిర్వహించిన నమా జ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న స్థానిక ము స్లిం సోదరులు పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ఇఫ్తార్ విందులో గణబాబు మాట్లాడుతూ మసీ దులో ఇమామ్ నిర్వహించే వారికి ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందుతుందని దానికి కావా ల్సిన పత్రాలు ఏర్పరచుకోమని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే ప్రత్యేక ప్రార్ధనలు రాష్ట్ర అభివృద్ధికి కాంక్షించే విధంగా ప్రత్యేక ప్రార్థనలు జరపమనీ అన్నారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి మాకు ప్రార్థన మందిరాలు కావాలన్నా ఏ నాయకులు పట్టించుకోలేదని తమ ఆవేదనని వ్యక్తిపరిచారు. నమాజ్ చేయాలంటే గతంలో సింధియా జంక్షన్ లో ఉన్న మసీదు వరకు వెళ్లే వారుమని ఎన్నిసార్లు ప్రాధాయపడిన మాకు నమాజ్ చేయడానికి మందిరం ఏర్పాటు చేయ లేదు తమ గోడు కార్పొరేటర్ గల్లా చిన్నాకి వ్యక్తపరచడం ఆయన నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకు మమ్మల్ని మా సమస్యను తీసుకె ళ్లడం ఒకే పర్యాయంలో జరగడం ఆనందిస్తు న్నామని అన్నారు. మందిరం కోసం ప్రదేశాన్ని ఏర్పరిచి నిర్మించడానికి సహాయం చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకి ముస్లిం సోదరుల తరఫునుంచి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇఫ్తార్ విందులో మాతో సహోదరు డిగా మా పక్కనే కూర్చొని విందు భోజనాన్ని భుజించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జీ.వీ ఎం.సీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వార్డ్ కార్పొ రేటర్ గల్లా చిన్న ,స్థానిక ప్రజలు,ముస్లిం సోద రులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర సంకల్పానికి విద్యార్థులు బాధ్యత తీసుకోవాలి.

-సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర.





**కిర్లంపూడి,పెన్ పవర్ మార్చి 24:** స్వచ్ఛ ఆంధ్ర సంకల్పానికి నేటి విద్యార్థులు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. సోమవారం బూరుగుపూడి గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఇంటి శుభ్రతతో పాటు,మన పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులను చైతన్యపరిచి అవగాహన కల్పించాలని పాటంశెట్టి సూర్యచంద్ర విద్యార్థులను కోరారు. తడిచెత్త వేరుగా,పొడిచెత్త వేరుగా ఇంటి వద్దనే విడివిడిగా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.చెత్తను సంపద కేంద్రాలకు ఇస్తే ఆరోగ్యమని, అదే చెత్త మన ఇంటి ముందు ఉంటే అనారోగ్యమని విద్యార్థులకు వివరించారు.ప్రతి కుటుంబం ఆనందంగా గడపాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా,ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నా పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను చైతన్యపరిచి స్వచ్ఛ పరిసరాల కోసం కృషి చేయాలన్నారు. అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులతోపాటు, స్వచ్ఛ విద్యార్థి సర్టిఫికెట్ ప్రధానం చేస్తామని సూర్యచంద్ర విద్యార్థులకు తెలిపారు.

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తో ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జైంట్స్ మ్యాచ్



నగర ప్రజలతో పాటుగా, క్రికెట్ మ్యాచ్ వీక్షించన అభిమానులకు యెటువంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షణ

నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 24 :**క్రికెట్ స్టేడియం పీ.ఎం పాలెం విశాఖపట్నం నందు ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జైంట్స్ మ్యాచ్ నకు నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి నగర పోలీసులు. నగర ప్రజలతో పాటుగా , క్రికెట్ మ్యాచ్ వీక్షించన అభిమానులకు యెటువంటి ఇబ్బందులకు గురికాకుండా లా%ఁ% ఆర్డర్, ట్రాఫిక్, క్రైం అధికారు లు మరియు సిబ్బందిని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ, పరిస్థితులను స్వయముగా దగ్గరుండి పర్యవేక్షిస్తు నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి, స్టేడి యం పరిసర ప్రాంతాలు మొత్తం డ్రోన్లను వినియోగిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అభిమానులకు , నగర ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం జరిగింది.పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు క్రికెట్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులు సహాయార్థం విశాఖపట్నం సిటీ పోలీస్ వారు స్టేడియం చుట్టూ ఎనిమిది చోట్ల "కెన్ ఐ హెల్ప్ యు"అనే బోర్డులను ఏర్పాటు చేసి క్రికెట్ అభిమానుల యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.సి.పి ఆదేశాలతో క్రికెట్ మ్యాచ్ సం దర్భముగా చిన్నారులు తప్పిపోకుండా అధునా తన సాంకేతికత అయిన రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్.ఎఫ్.ఐ.డి) ను వినియో గించి, చిన్నారులు తప్పిపోకుండా తల్లి దండ్రు లకు భరోసా ఇవ్వడం జరిగినది. పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ వారు నిర్వహి స్తున్న పాపా హోం లను ఇటీవల సందర్శించిన సిపి గారు, నగరంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ చూడాలని అని కోరికను అక్కడి బాల బాలికలు సి.పి.కి అడిగిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకొని 55 మంది పాపా హోం బాల బాలిక లకు క్రికెట్ మ్యాచ్ పాస్ లు ఏర్పా టు చేయడం జరిగినది, మ్యాచ్ సందర్భముగా పాపా హోం బాలబాలికలు ఉన్న గ్యాలరీకి వెళ్లి వారితో ముచ్చటించారు.



## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ.

**గుమ్మలక్ష్మీపురం 24 మర్చి పెన్ పవర్.** రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం నాడు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా గ్రామ వీధుల్లో క్షయ వ్యాధి యొక్క లక్షణాలపై ప్లే కార్డులు తో ర్యాలీ నిర్వహించి ప్రజలకు క్షయ వ్యాధి పట్ల మరియు వాటి యొక్క లక్షణాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు స్వాగతం

**గవర్నర్ దంపతులతో కలిసి క్రికెట్ మ్యాచ్**

**ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 24 :** ఐపీఎల్ లీగ్ లో భాగంగా సోమవారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్యాపి టల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంప తులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ లతో కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికి జ్ఞాపికను కూడా బహుకరించారు. అనంతరం గవర్నర్ దంపతు లతో కలిసి క్రికెట్ మ్యాచ్ వీక్షించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి క్రికెట్ మ్యాచ్ వీక్షించేందు కు వచ్చిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు ఎపిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియా ద్వారా దన్యవాదములు తెలిపారు.

## కార్యాలయాలకు పేర్లు పెట్టండి



**ఏలూరు మార్చి 24 పెన్ పవర్ :** ఏలూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలోని రక్షిత నీటి సరఫరా విభాగం ఇంజనీర్లను గుర్తించాలంటే ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఎక్కడ ఉందంటూ ఆవరణలో ఉన్న వారిని అడగడం నిత్య కృత్యమైంది. ఆవరణలో డి ఈ కార్యాలయం ఉంది. డి కార్యాలయం పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి, వీటికి సంబంధించిన రెండు మండలాల ఇంజనీర్లు డిఇ కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఎండిఓ కార్యాలయానికి ఆనుకొని ఉన్న భవనంలో ఏ మండల ఇంజనీర్ కార్యాలయమో వెతుక్కోవాల్సిందే. ద్వారం పైన పేర్లు రాయకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు అవస్థలు పడుతున్నారు. అధికారులు సైతం దీనిపై దృష్టి పెట్టకపోవడం గమనార్హం.

## ఘనంగా దొమ్మేటి జయంతి వేడుకలు.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24:** విద్యా ప్రదాత, అభాగ్యుల పాలిట పెన్నిధి, సంఘ సంస్కర్త, బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేసిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి 172వ జయంతి వేడుకలలో భాగంగా మండలంలోని మడికి శివారు మల్లవానితోటలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పంపన అంజి బాబు నివాసం వద్ద ఆయన ఆద్యక్షతన పెద్ద ఎత్తున సంఘ నాయకులు హాజరై దొమ్మేటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఐక్యతతో అంతా కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సంఘం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. స్తోమత లేక విద్యకు దూరమైన బడుగు బలహీన వర్గాల పిల్లలను పాఠశాల వద్దే భోజన ఏర్పాట్లు చేసి విద్యను అందించిన ఘనత దొమ్మేటి సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత పంపన సురేష్, నాయకులు ఇళ్ల రమణ, గుత్తుల గోవిందు, కట్టా శివ, తుమ్మూరి గోవిందు, చెల్లబోయిన శివ, కాంద్రేగుల గోవిందు, తదితర నాయకులు, కార్యకర్తలు, బాలలు పాల్గొన్నారు.

## సారా రహిత సమాజమే లక్ష్యం

- జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ కె వి డి. ప్రసాద్



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24:** ఆరోగ్యాన్ని క్షీణింప చేసే నాటు సారా రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ కె వి డి. ప్రసాద్ కోరారు. ఆలమూరు మండలం జొన్నాడ ఎన్టీఆర్ కాలనీ వద్ద సోమవారం నవోదయం 2.0 కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నాటుసారా తయారీకి అనేక రకాల నిషేధ పదార్థాలను ఉపయోగించి సారాను తయారు చేస్తుంటారని దీంతో వీటిని సేవించే ప్రజలకు తీవ్ర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి నాటుసారా తయారీ గాని అమ్మకాలు గాని చేసే వారిని అరికట్టాలని దీనికి ప్రజల సహకారం పూర్తిగా అవసరమని ఆయన కోరారు. ప్రతి గ్రామం సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దే విధంగా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో పాటు ప్రజల సహకారం తీసుకుని జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆలమూరు తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి నాగేశ్వరరావు ఎస్సై రాంబాబు సర్పంచ్ కె.శ్రీనివాస్, నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి అయినవిల్లి సత్తిబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన డిఆర్వో జె.వెంకటరావు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 24 :** జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.35 వేలు ఖరీదైన నాలుగు ల్యాప్ టాప్ లను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు జిల్లా భిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు.

## చొప్పెల్ల సొసైటీ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



రైతు దంగేటి బాపనయ్య ఫిర్యాదు

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24:** ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన రైతు దంగేటి బాపనయ్య సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. తన తల్లి లేటు దంగేటి లక్ష్మి సొసైటీలో రుణం తీసుకున్నారని, సొసైటీలో పంట ఋణమాఫీలో తమకు తీరని అన్యాయం జరిగిందని ఆ లేఖలో పేర్కొన్నారు. సొసైటీలో 2008 సం.లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణమాఫీలో చొప్పెల్ల సొసైటీలో జరిగిన అక్రమాలపై సహకారశాఖ వారి 51 ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం రూ.16 లక్షలు బాధ్యుల నుండి వసూలు చెయ్యమని,వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోమని సహకారశాఖ వారు రిపోర్టులో పేర్కొని, 10 సంవత్సరాలైన ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఆ లేఖలో తెలిపారు. దీనితో రైతులకు న్యాయం జరగలేదనన్నారు. 2014 సం.లో టిడిపి ప్రభుత్వంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో చొప్పెల్ల సొసైటీ రైతులకు ఋణ మాఫీగా వచ్చిన సుమారు రూ.40 లక్షలు సంఘ రైతుల బాకీలకు జమ చేయకుండా,రైతులకు తెలియకుండా చట్టవిరుద్ధంగా సెక్రటరీ రైతులకు తీరని అన్యాయం చేసాడని ఆ లేఖలో పేర్కొన్నారు. చొప్పెల్ల సొసైటీలో సుమారు రూ.30 లక్షలు పైనే టైమ్ బారుడు బాకీలపై(పారు బాకీలు) సంఘ రైతులకు విముక్తి కల్పించాలని,సంఘ మహాజనసభలు(జనరల్ బాడీ మీటింగ్స్)రైతులకు తెలియకుండా,కోరం లేకుండా తూతూ మంత్రంగా జరిపిస్తున్నారని ఆ లేఖలో ఆయన ఆరోపించారు. చొప్పెల్ల సొసైటీలో జరిగిన అక్రమాలపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారు సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా,బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## అర్జీలు తిరిగి ప్రారంభం కాకుండా పరిష్కారం చెయ్యాలి

**-జేసి చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మార్చి 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేవిధంగా అధికారులు చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ - మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జేసి చిన్న రాముడు మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల, సచివాలయ స్థాయిలో ప్రజల నుంచి అనూహ్య రీతిలో అర్జీలని స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఒకసారి వొచ్చిన అర్జీలు పరిష్కారం కోసం తిరిగి రావడం జరుగుతోందని పేర్కొన్నారు. అర్జీదారులు సమస్య వినండి, వాటికి తగిన పరిష్కారం లభించే దిశగా సూచనతో కూడిన పరిష్కారం చూపడం మన బాధ్యత అన్నారు. కొన్ని పరిపాలన పరమైన, చట్ట పరమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని అర్జీలు పరిష్కారం సాధ్యం కానివి వచ్చినప్పుడు వాటికి సంబంధించి సమగ్ర వివరాలు తెలిపి సంతృప్తి వ్యక్తం చేసేలా అవగాహన కలుగ చెయ్యాలని పేర్కొన్నారు. సోమవారం పెద్ద ఎత్తున అర్జీలు పరిష్కారం కోసం ప్రజలు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి.సీతారామ మూర్తి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ కంప్యూటర్ బేస్డ్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు**

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 24 :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కంప్యూటర్ బేసిడ్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.

ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో డీఆర్వో వెంకటరావు ఏపీపీఎస్సీ అధికారులు,రెవెన్యూ, ప్రజా రవాణా, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డా.ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్స్ అసిస్టెంట్ లైబ్రేరియన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, అనలిస్ట్ గ్రేడ్-2, ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీస్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగుల భర్తీకి సంబంధించి ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజులు పాటు జిల్లాలో నిర్వహించే కంప్యూటర్ బేసిక్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్షలకు నిర్వహణకుగాను జిల్లాలో కాకినాడ పట్టణంలోని ఎస్.అచ్చుతాపురం వద్దనున్న ఆయాన్ డిజిటల్ టెక్నాలజీ, కాకినాడ రూరల్ లోని సాఫ్ట్ టెక్నాలజీ, సూరంపాలెంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్ లైన్ లో జరిగే పరీక్షల నేపథ్యంలో ఈ మూడు పరీక్షా కేంద్రాల పరిధిలోని మండలాల్లో 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మూడు రోజులు రెండు పూటలా ఉదయం, మధ్యాహ్నం జరిగే పరీక్షలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.ఎండ వేడి ఎక్కువగా ఉంటున్నందున వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన ఓఆర్ఎస్ ఇతర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష సమయంలో విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునే విధంగా ప్రధాన అధికారులు తగినన్ని బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను ఉదయం పూట 08 గంటల నుంచి 8:45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 01:45 నిమిషాల వరకు అనుమతించడం జరుగుతుందన్నారు.ఉదయం పరీక్ష 09గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం పరీక్ష 02 గంటల నుంచి 05గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతిచడం జరగదని డీఆర్వో స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన తాగునీరు ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఆయా పరీక్ష కేంద్రాల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని డీఆర్వో ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి ప్రశాంత్ కుమార్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న శ్రీ నూకాంబిక కొత్తపూలు ఉత్సవాలు

**అంగరంగ వైభవంగా ఆరో విడత కొత్తపూలు**





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24:** మండలంలోని చింతలూరులో వేంచేసియున్న శ్రీనూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలకు విశేష ఆదరణ లభిస్తుంది. దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి, ఉత్సవ సేవా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమ్మవారి ఆలయ ఆవరణలో ఆదివారం రాత్రి ఆరవ విడత కొత్తపూలు ఉత్సవం జరిగింది. మన్యసీమ నుంచి తీసుకువచ్చిన మోదుగుపూలతో అలంకరించిన పెద్దగరగకు భక్తులు దర్శించుకుని ఆగర బత్తీలను వెలిగించి పూలమాలలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. చర్మ వాయిద్యాల దరువుకు అనుగుణంగా ఆలయ అర్చకుల కళాకారుల బృంద సభ్యులు అత్యధిక గరగలను నెత్తిన ధరించి చేసిన గరగ నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈసందర్భంగా చిన్నారుల చేసిన గరగ నృత్యాలు భక్తులను అలరించాయి. పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కొత్తపూల ఉత్సవాలను తిలకించారు. కొత్తపూలు ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన తీన్‌మార్, శక్తివేషాలు, విచిత్ర వేషధారణ, కోయి నృత్యాలు తదితర వినోద కార్యక్రమాలను భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా అమ్మవారు చల్లగరగ రూపంలో ద్వారా ఇంటింటికి దర్శనమిచ్చింది. ఇప్పటికే విద్యుతీలంకరణ, చలువ పందిళ్ల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు ఈఓ వీర్రాజు చౌదరి తెలిపారు.

## మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 24 :** పెద్దాపురం పట్టణంలో భక్తులపాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, బ్యాంకు, పోలీస్ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించినట్లు మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. 97 రోజులు కాలానికి రూ. 4,61,845, అలాగే అన్నదాన హుండీ ద్వారా 129 రోజులకు రూ. 43,069 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బాటలో జన ప్రభంజనం

- ప్రజలకోసం పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ



**సీతానగరం, పెన్ పవర్, మార్చి24:** సీతానగరం మండలంలోని కూనవరం గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. గ్రామంలో
ఉన్న డా.బి. ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అక్కడికక్కడే అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు.కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు, కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ మా ప్రతి అడుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను ఎమ్మెల్యేగా గత పాలకుల మాదిరిగా కాకుండా అవినీతికి తావులేని పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. గడచినా పది నెలల్లో అభివృద్ధి అంటే ఇలా ఉండాలి.. అని చూపించే విధంగా అనేక అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చానన్నారు. ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ హయాంలో ఈ ఐదేళ్లలో చేసే అభివృద్ధి 30 ఏళ్లు గుర్తుండిపోయేలా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ లో నిలబెడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్రీ సీతా రామ క్షేత్రం లో. స్వామి వారి కళ్యాణానికి ఏర్పాట్లు.

- శ్రీ రామ నవమి ఉత్సవాలు.
- రాట ముహర్తం.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 24:** మండపేట శ్రీసీతారామక్షేత్రం వార్షిక ఉత్సవాలకు సంబందించి సోమవారం రాటా మూహర్తం చేశారు.
మండపేట బురుగుంట చెరువు శ్రీ సీతారామ స్వామి వారి శ్రీరామనవమి సందర్భంగా 8వ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం శ్రీకారం చుట్టారు . అర్చకులు మరింగంటి వరదాచార్యులు నేతృత్వంలో శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ కమిటీ నిర్వాహకులు
మల్లిపూడి గణేశ్వర రావు ఆద్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. మల్లిపూడి వెంకటేశ్వరరావు ( కొండయ్య ) కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో అర్చనలు నిర్వహించారు.
మెర్ల వెంకట్రావు పెనుమర్తి బొబ్బిలి రాజు,ముత్యాల రామకృష్ణ , పసల కొండ పర్యవేక్షణలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు రాట ముహోర్తం చేశారు.

## కవి డా.జొన్నకూటి ప్రమోద్ కి సన్మానం



**తాళ్లపూడి, పెన్ పవర్, మార్చి 24:** పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న రచనలపై పరిశోధనా పత్రం సమర్పించిన డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో సత్కారం అందుకున్నారు. ఆదివారం రాజమండ్రిలో ఏపి ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, భీమన్న సాహితీ నిధి ట్రస్ట్ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన బోయి భీమన్న జాతీయ సాహిత్య సదస్సులో మహాకవి భీమన్న రచనలపై డా ప్రమోద్ సమర్పించిన "డా.బోయి భీమన్న రచనల్లో "సామాజిక స్పృహ" అనే పరిశోధన పత్రానికి పురస్కారం లభించడం పట్ల పలువురు ప్రమోద్ ను అభినందించారు. కార్యక్రమంలో డా.బోయి భీమన్న సతీమణి హైమావతి, శ్రీ శ్రీ కళా వేదిక సి ఇఓ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి.పార్థసారధి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నరసిపల్లి హారిక, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, మహిళా విభాగం అధ్యక్షురాలు చెట్టి లలిత, ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు సహాయ ప్రొఫెసర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజయోనా తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగొలనులో అభివృద్ధి పనులు పరిశీలన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ , మార్చి 24:** ఆరుగొలను గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్వారీ లారీ ఓనర్స్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. గతంలో లారీ ఓనర్స్ తో ఒక తిమింగలం గ్రావెల్ తోలించుకుని బిల్లులు చేయించుకున్నారని తెలిపారు. కానీ ఎమ్మెల్యే బొలిశెట్టి మాత్రం మీ డబ్బుతో మీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండని చెప్పారని వివరించారు. ఒక్క రూపాయి కూడా నేను ముట్టుకోను.. నాకు అవసరం లేదు. మీ డబ్బుతో మీ గ్రామం అభివృద్ధి చేసుకోండన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల బుచ్చిబాబు, తాడేపల్లిగూడెం రూరల్ మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, వట్టూరి రాంబాబు, ఉప్పలపాటి సత్యనారాయణ,
మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య, మట్ట రామకృష్ణ, సందక రమణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 24:** మెడలోని నరాలు దెబ్బతినడంతో అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న పెద్దేవం గ్రామ వాసి జవ్వాది వీరవెంకట సత్యనారాయణ(49)కు వైద్య, మెడిసిన్ ఖర్చులకు మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. ఈ సంస్థ మాజీ అధ్యక్షులు సాయన సుబ్బారావు మాట్లాడుతూ కష్టాల్లో, భాదల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే సంస్థ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు హనుమంతరావు, నాగ భూషన గుప్త, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వరరావు, రాజశేఖర్, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విల్లంబుతో దాడి ఒకరు మృతి



**మారేడుమిల్లి, పెన్ పవర్, మార్చి, 24:-** ఆర్థిక లావాదేవీలు, భూ తగద ల విషయం లో ఏర్పడిన గలట లో ఒకరి మృతి కి కారణం మాయ్యింది. ఈ ఘటన మారేడుమిల్లి మండలం లో చోటు చేసుకుంది. ఇందు కు సంబంధించిన వివరాలు పోలీస్ ల కథనం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. తాడేపల్లి పంచాయతీ నీలవరం గ్రామం లో అన్న దమ్ముల మధ్య ఆర్థిక, భూ తాగదలు గత కొంత కాలంగా నడుస్తున్నాయి. అదును చూసి ఒంటరిగా వున్న తుంబుడు. సుగ్గి రేడ్డి పై అన్న తుంబుడు. లచ్చిరెడ్డి వెంట తెచ్చుకున్న విల్లాంబు లతో దాడి చెయ్యగా ఘటన స్థలం లోనే సుగ్గి రేడ్డి మృతి చెందడు. దీనిపై
కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మారేడుమిల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ పిర్యాదు మేరకు మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్. గోపాల్ కృష్ణ,సబ్ ఇన్స్పెక్టర్ సాధిక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం రిఫరల్ ఆసుపత్రి కి తరలించారు.

## క్షయ వ్యాధిని తరిమేద్దాం.

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 24:** నేటి సమాజాన్ని పట్టి పీడీస్తున్న మహమ్మారి క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేసి దేశం నుంచి తరిమి కొట్టాలని కొత్తపేట డివిజన్ అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. మండలంలోని ఆలమూరు సీహెచ్‌సీ, చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు పి,గోపిరామ్, శ్రీకాంత్, డి.సాయి కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా క్షయ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను,రోగులకు అందించాల్సిన చికిత్స విధానాన్ని స్థానిక రోగులకు సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి.సూర్యనారాయణ, ఏవివి.రాజా వివరించారు. క్షయ వ్యాధి నివారణకు ఆధునిక చికిత్స అందుబాటులో ఉందని తెలియ జేశారు. అనంతరం ఆయా పీహెచ్‌సీలకు చెందిన వైద్యారోగ్య, ఆశ సిబ్బంది క్షయ వ్యాధి నివారణ ఆవశ్యతను వివరిస్తూ ఆయా గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. క్షయను ఒడిద్దాం.., దేశాన్ని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేశారు. 2025 యేడాది చివరి నాటికి క్షయ ముక్తి భారత్‌ను నెలకొల్పుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్,బాలామణి పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నివారణపై అవగాహన



**సీతానగరం, పెన్ పవర్, మార్చి24:** సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఈ. యేసు రాణి ఆధ్వర్యంలో క్షయవ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యేసు రాణి మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందుగా గుర్తించి సకాలం లో మందులు వాడాలని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు.క్షయవ్యాధి నిర్మూలన కోసం సమాజంలో అందరూ ఈ వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండి ఈ వ్యాధిని తరిమికొట్టడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, రెండు వారాలు మించి దగ్గు ,ఆకలి లేకపోవడం,తరచూ జ్వరంరావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు వచ్చిఉచితంగా కళ్లి పరీక్ష చేయించు కోవాలని చెప్పారు.తదనంతరం వైద్యారోగ్య సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్యులు కలిసి క్షయవ్యాధిని తరిమి కోడదాంఅనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ సత్యం రమేష్ బాబు,సుధాకర్,సురేష్ బాబు ఎమ్ పి హెచ్ ఓ వైయస్ రాయుడు, సూపర్వైజర్ కే. సుధాకర్ సీనియర్ అసిస్టెంట్ స్వరూప రాణి, ఎల్ టిల్ టి. శిల్ప, ఎమ్ఎల్ హెచ్ పిచంద్రశేఖర్,హెల్త్ అసిస్టెంట్లు పి. నందీష్, వెంకట్రావు ఏఎన్ఎంలు %టాని%. మునిషా, షలీమా, సంధ్య, విశాలి ,కృష్ణవేణి ఆశా కార్యకర్తలు ఎం. కుమారి, జ్యోతి,దేవి, రామ సీత, విజయ వెంకటలక్ష్మి పాల్గొన్నారు,

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాల నిర్వహణ

- చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 24 :**
జిల్లా పరిధిలో మద్యం దుకాణాలు ప్రజా నివాసాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, ప్రముఖ దేవాలయాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు దగ్గరగా, హైవే కు ఆనుకొని మద్యం షాపులు అమ్మకాలు నిర్వహిస్తున్నారని, వాటిని వెంటనే ఆ ప్రాంతాల నుండి తొలగించాలని కోరుతూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు , పార్లమెంటు ఇన్ ఛార్జ్ ఏనుగుపల్లి కృష్ణ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయిట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎక్సైజ్ సూపరిటెండెంట్ కృష్ణ కుమారికు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాడిశెట్టి వీరబాబు మాట్లాడుతూ తమ ఫిర్యాదు మేరకు అక్రమ దుకాణాలపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయిస్తామని వీరబాబు హెచ్చరించారు. 30.09.2024 లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో జీవో నంబర్ 210ను ఉల్లంఘిస్తూ జిల్లాలో సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరంలో జాతీయ ప్రధాన రహదారి 164 కు ఆనుకొని మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలను ప్రభుత్వ కార్యాలయాలకు, దేవాలయాలకు చర్చి, మసీదు వంటి ప్రార్థన స్థలాలకు దూరంగా ఉండాలన్న కనీస నియమాలను పాటించడంలేదన్నారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరంలో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరీష్‌రావు, పాలూరి గణేష్ తదతరులు పాల్గొన్నారు.

## బోడ కొండమ్మ తల్లి జాతర ఉత్సవాలు ప్రారంభం...



**అడ్డతీగల ,పెన్ పవర్, మార్చి24:** అడ్డతీగల మండలం భీముడు పాకల పంచాయతీ బంధం వారి పాకల వద్ద స్వయంగా వెలసిన శ్రీశ్రీశ్రీ బోడ కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ప్రారంభమునకు ఆలయకమిటీ సభ్యులు నిర్ణయించారు, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి పూజలు చేసి ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన సందర్భంగా మూడు రోజులపాటు జాతర మహోత్సవం జరుగుతాయని, ఉగాది రోజు మహా అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని, భక్తులు యువత జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో బంధం.ముసలయ్య, దంగేటి.సత్తిబాబు, బాలోజి గడ్డి బాబు, సలాది శ్రీను, కుప్పాల హనుమంతరావు, చోడిశెట్టి సుబ్బారావు ,ఎడ్ల శ్రీను, చందక రామ్ లాల్, సత్య దుర్గాప్రసాద్, పైడియ్య దొర, రఘు , నెంబర్ అప్పారావు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పోసాని తర్వాత విడదల రజనీ...?

**గుంటూరు, మార్చి 24, పెన్ పవర్:** మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కడి ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజినీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు. లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్లు మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు. కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.



### భయపడను...లొంగను

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.

# జగన్ దారి ఎటూ...

**కాకినాడ, మార్చి 24, పెన్ పవర్:** వైఎస్ జగన్ రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏపీలో తన పార్టీ పరిస్థితి మాత్రమే కాదు. జాతీయ స్థాయిలో ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్న దానిపై ఆయనకు స్పష్టత లేకుండా పోయింది. ఓ వైపు ఎన్డీఏ కూటమి కాదనేసింది. ఇండియా కూటమి రమ్మంటోంది. కానీ ?యన మాత్రం ధైర్యం చేయలేకపోతున్నారు. దక్షిణాదికి నియోజకవర్గాల పునర్విభజన విషయంలో అన్యాయం జరుగుతోందన్న వాదనతో నిర్వహించిన సమావేశానికి డీఎంకే నుంచి ప్రతినిధులు వచ్చి జగన్ ను కలిశారు. అప్పట్లో వారికి వస్తామా లేదా అన్న సమాచారం ఏమీ చెప్పలేదు. చివరికి వెళ్లలేదు. అయితే సన్నిహిత పార్టీగా గుర్తింపు ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ సమావేశంలో పాల్గొంది. కేటీఆర్ హాజరయ్యారు. కానీ జగన్ మాత్రం వెళ్లలేదు. స్టాలిన్ తో జగన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2019లో జగన్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రుల్లో ఒకరు . అయినా స్టాలిన్ పిలుపునకు జగన్ స్పందించలేదు. కొద్ది నెలల కిందట జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తే .. ఆయనకు మద్దతు ఇవ్వడానికి ఇండియా కూటమిలోని పార్టీల నేతలందరూ వచ్చారు. టీడీపీపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం ఇండియా కూటమికి ఏ విషయంలోనూ మద్దతు ప్రకటించడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. గతంలో పార్లమెంట్ లో ఏ విషయంలోనూ కాంగ్రెస్ కూటమిని సమర్థించలేదు సరి కదా ఇప్పుడు స్టాలిన్‌తో భేటీకి కూడా దూరంగా ఉన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందా లేదా అన్న అభిప్రాయాన్ని చెప్పడానికి కూడా భయపడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీలో స్టాలిన్ సమావేశం జరుగుతున్న సమయంలో జగన్ ప్రధానికి ఓ లేఖ రాశారని వైసీపీ వర్గాలు మీడియాకు సమాచారం ఇచ్చాయి. వచ్చే ఏడాది (2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలి. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి అని లేఖలో మోదీని కోరారు. సమావేశానికి వెళ్లకుండా.. బీజేపీని సంతృప్తి పరిచిన ఆయన మోదీకి లేఖ రాసి.. ఆ సమాచారాన్ని స్టాలిన్ కు పంపి.. వారినీ సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. జగన్ తమ వైపే ఉన్నారని కనిమొళి కూడా ప్రకటించారు. అయితే రాజకీయాల్లో ఇలా రెండు పడవలపై చేసే ప్రయాణం మనకకే దారి తీస్తుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. జగన్ ఏదో ఓ కూటమి వైపు మొగ్గితే మంచిదని అంటున్నారు. ఎన్డీఏతో కలిసే అవకాశాలే ఉండనప్పుడు బీజేపీ చల్లని చూపుల కోసం ప్రయత్నించడం రాజకీయంగా నష్టం జరుగుతుందని అంటున్నారు.



# రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు

**విశాఖపట్టణం, మార్చి 24, పెన్ పవర్:** రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. ఇటీవల విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలను ఎత్తివేస్తున్నట్లు.. బ్లూ ఫ్లాగ్ ఇండియా అధికారులు ప్రకటించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు బ్లూ ఫ్లాగ్‌ను జ్యూరీ సభ్యులు అందించారు. దీనిపై విశాఖ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..విశాఖపట్నంలోని రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును ఇటీవల ఉపసంహరించారు. బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించడం, నడక దారి ధ్వంసం అవ్వడం, రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, పార్కింగ్ సదుపాయాన్ని దుర్వినియోగం చేయడం, మౌలిక వసతులు కొరవడడం వంటి కారణాలతో ఉపసంహరించారు..బ్లూ ఫ్లాగ్ అనేది బీచ్‌లకు ఇచ్చే ఒక అంతర్జాతీయ పర్యావరణ గుర్తింపు. ఈ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. రుషికొండ బీచ్‌కు 2020లో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు లభించింది. బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లా యంత్రాంగం బ్లూ ఫ్లాగ్ కమిటీకి లేఖ రాసి పరిశీలనకు రావాలని, గుర్తింపును పునరుద్ధరించాలని కోరింది. బ్లూ ఫ్లాగ్ బృందం రుషికొండ బీచ్‌ని పరిశీలించింది. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు.. బ్లూఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ వెల్లడించారు. రుషికొండ బీచ్ విశాఖపట్నం నగరంలోని ఒక అందమైన బీచ్. దీనిని "తూర్పు తీరపు రత్నం" అని కూడా పిలుస్తారు. ఈ బీచ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ బీచ్ బంగారు ఇసుక, స్పష్టమైన నీలిరంగు నీటితో చాలా అందంగా ఉంటుంది. చుట్టూ కొండలు, పచ్చని ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి. రుషికొండ బీచ్‌లో స్కూబా డైవింగ్, సర్ఫింగ్, వాటర్ స్కీయింగ్, కయాకింగ్ వంటి అనేక నీటి క్రీడలు అందుబాటులో ఉన్నాయి. ఇతర బీచ్‌లతో పోలిస్తే, రుషికొండ బీచ్ ప్రశాంతంగా ఉంటుంది. ఇది విశ్రాంతి తీసుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువైన ప్రదేశంరుషికొండ బీచ్ ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. రుషికొండ బీచ్‌కు 2020 సంవత్సరంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. ఆ తర్వాత పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. దీని అభివృద్ధికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి..బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన బీచ్‌లు పర్యావరణపరంగా స్థిరమైనవిగా పరిగణించబడతాయి. తద్వారా పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి. బ్లూ ఫ్లాగ్ అనేది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అవార్డు. ఇది బీచ్‌ల ప్రతిష్టను పెంచుతుంది.



## కొరకురాని కొయ్యిగా కొలికపూడి

**విజయవాడ, మార్చి 24, పెన్ పవర్:** నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో మోనార్క్ లాగా వ్యవహరిస్తుండటంతో పార్టీ పెద్దలు కూడా ఏమీ చేయలేక, చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్నట్లే కనపడుతుంది. చాలా రోజుల తర్వాత తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించింది. అయితే ఆ విజయం సాధించామన్న ఆనందం మాత్రం పార్టీ నేతలు, శ్రేణుల్లో కొలికపూడి శ్రీనివాసరావు మిగల్చడం లేదు. ఎన్నికయిన నాటి నుంచి ప్రతిదీ వివాదమే. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆయన పోస్ట్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ గా మారడంతో పార్టీ పెద్దలు అక్షింతలు వేశారు. బెల్ట్ షాపులంటూ దాడులు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా నిర్వహించడంతో పాటు రహదారులపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం వంటి వాటిపై పార్టీ నాయకత్వం విచారణకు ఆదేశించింది. అదే సమయంలో ఒక దళిత మహిళను అవమానించారంటూ ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోవడంతో అది కాస్తా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తిరువూరు నుంచి టీడీపీలోని ఒక వర్గం వచ్చి నేరుగా చంద్రబాబు నాయుడును కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అప్పుడే చంద్రబాబు నాయుడు కొలికపూడిని హెచ్చరించారు. అమరావతి రాజధాని కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్న ఏకైక కారణంతోనే పార్టీ నేతలను పక్కన పెట్టి కొలికపూడి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే గెలిచిన తర్వాత తమకు ఇబ్బందిగా మారారంటున్నారు టీడీపీ నేతలు. కొలికపూడి తన వైఖరిని మార్చుకోకపోతే పార్టీ నియోజకవర్గంలో తీవ్రంగా నష్ట పోతుందని కూడా వారు చెబుతున్నారు తాజాగా జనసేన పార్టీకి చెందిన తిరువూరు నేత ఒకరు కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు కొలికపూడి సుపారీ ఇచ్చారని కూడా జనసేన నేత ఆరోపణలు చేయడంతో పాటు కొలికపూడి శ్రీనివాసరావు అనేక అవినీతి పనులకు పాల్పడుతున్నారని, అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించడం ఇప్పుడు కూటమికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక టీడీపీ నాయకత్వంతో పడకపోవడం, కూటమి నేతలను కొలికపూడి కలుపుకుని పోకుండా తనకు ఇష్టమున్న వాళ్లకే పదవులు కట్టబెడుతుండటం వంటి కారణాలతోనే ఆయన వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికైనా కొలికపూడి శ్రీనివాసరావు తన వైఖరి మార్చుకోకుంటే తిరువూరులో పార్టీ మరింత ఇబ్బదుల్లో పడే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## ఇక నో బ్యాగ్ డే

**విజయవాడ, మార్చి 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పుస్తకాల మోతకు స్వస్తి పలికేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రస్తుతం ప్రతి నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తుండగా... ఇకపై దీనిని ప్రతి శనివారం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డేను అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారుప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అందులో భాగంగానే 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోంది. ఆ రోజు విద్యార్థులకు క్విజ్లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు. నో బ్యాగ్ డే వల్ల విద్యార్థులకు కలుగుతున్న ప్రయోనాలపై వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన విశేషాలతో కూడిన వీడియోను లోకేశ్ షేర్ చేశారు. అయితే ఈ నిర్ణయాన్ని పలువురు నెటిజన్లు సైతం అభినందిస్తున్నారు. ఇదిలాఉండగా.. ప్రస్తుతం నెలలో మూడో శనివారం నో బ్యాగ్ డేగా అమలు చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల అది సరిగా అమలు కావడం లేదనే విమర్శ ఉంది. ఈ ఏడాది జనవరిలో మంత్రి నారా లోకేష్ పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై జరిగిన సమీక్షలో పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల కోసం కో కరిక్యులమ్ రూపొందించాలని కూడా మంత్రి నారా లోకేష్ అధికారులను కోరారు. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడం, బడి అంటే భయాన్ని పోగొట్టడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న మంత్రి నారా లోకేష్ జనవరి నెలలో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులం యాక్టివిటీస్ రూపొందించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను మంత్రి అప్పుడు ఆదేశించారు. ఈ ఆదేశాలు అమలైతే ప్రతి శనివారం విద్యార్థులు పాఠశాలకు పుస్తకాల బరువులతో వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉన్నత పాఠశాల స్థాయి చదువుల కోసం విద్యార్థులు పుస్తకాల రూపంలో అధిక బరువులను మోస్తున్న పరిస్థితి. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు ఏకధాటిగా తరగతులు నిర్వహిస్తారు. ఆదివారం రోజు సెలవు దినం కావడంతో, ఆరోజున విద్యార్థులు తమకు అప్పగించిన హోంవర్క్ పూర్తి చేసే పనిలో ఉంటారని చెప్పవచ్చు. అలాగే తమకు దొరికిన కొద్ది సమయంలో ఆటపాటలకు సమయాన్ని కేటాయిస్తారు. ఇటువంటి పరిస్థితులను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## దండు మారెమ్మ జాతరలో అశ్లీలం.. బూతు.. బూతు

**తిరుపతి, మార్చి 24, పెన్ పవర్:** ఏదైనా పండుగలు, జాతరలు, తిరునాళ్లు సమయంలో పల్లెల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో సాంస్కృతిక కార్యక్రమాలు పేరుతో గ్రామాల్లో రికార్డింగ్ డాన్స్‌లు నిర్వంచేవారు. కొన్ని సార్లు డాన్స్ బేబీ డాన్స్‌తో అశ్లీల నృత్యాలు నిర్వహించేవాళ్లు. రాను రాను వీటిపై నిషేదించారు. చాలా ఏళ్ల నుంచి నిషేదం ఉన్నప్పటికీ.. గత కొంత కాలంగా రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసవడంతో.. ఇలాంటి డాన్సులుపై నిషేదం విధించారు. అయినా సరే కొన్ని గ్రామాల్లో జాతరలు, పండుగల సమయంలో సాంస్కృతిక కార్యకాలాపాలు పేరిట అశ్లీల నృత్యాలు చేస్తూ వస్తున్నారు. ఇలాంటి కార్యాక్రమాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఇలాంటి ప్రోగ్రామ్‌లను అడ్డుకున్నప్పటికీ.. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరిస్తూ విమర్శలు పాలవుతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నిర్వహిస్తున్న దండు మారెమ్మ జాతర అభాసుపాలైంది. జాతరలో నిర్వహించకూడని డ్యాన్స్‌లను హిజ్రాల చేత యాథేచ్ఛగా చేయించారు జాతర నిర్వహకులు. అశ్లీల నృత్యాలతో పాటుగా జుగుప్సాకరంగా ఎలాంటి బట్టలు లేకుండా శరీర భాగాలు కనిపించే విధంగా డ్యాన్స్ లు చేశారు కొంతమంది హిజ్రాలు. ఈ వ్యవహారమంతా స్థానిక ముదివేడు పోలీస్ స్టేషన్ పోలీసులు గమనిస్తున్నా ఆ డ్యాన్స్ లను అడ్డుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయలేదు. ఆ సమయంలో అక్కడే డ్యూటీలు చేస్తున్న ఇద్దరు ఎస్ఐలు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించారని స్థానికులు తెలిపారు. ఆ నృత్యాలను ూఎ గాని సంబంధిత అఎ గాని ఎందుకు ఆపలేదని ? ప్రజలు విమర్శిస్తున్నారు. అత్యంత జుగుప్సాకరంగా ఉన్న విజువల్స్ చూస్తే పోలీసులే అశ్లీల డ్యాన్స్ లను ప్రోత్సహించారని, వారి సహాకారం ఉండటం వల్లే జాతర నిర్వహకులు ఈ తరహా డ్యాన్స్ లను నడిపిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు. దండు మారెమ్మ జాతర చిత్తూరు పడమటి మండలాల్లో ప్రేత్యేక గుర్తింపు పొందిన వేడుక. అయితే ఈ సారి ఆచారం పేరుతో అర్ధరాత్రి టైమ్‌లో అసభ్యకరమైన డాన్స్‌లు చేయడం, వేడుకను విచ్చలవిడిగా మార్చేయడం అందరిని షాంకింగ్‌కు గురిచేసింది. సభ్య సమాజం తలదించుకునే విధంగా ట్రాక్టర్‌పై నగ్న దృశ్యాలతో డ్యాన్సులు చేయడం అత్యంత దారుణంగా ఉన్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఈ తరహా డ్యాన్స్ లు జిల్లాలో ఏ జాతరలో కూడా మరలా రీపీట్ కాకుండా చూడాలంటున్నారు ప్రజలు. దండు మారెమ్మ జాతర నిర్వహకులపై, డ్యూటీలో ఉన్న ఎస్ఐ లపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గైక్వాడ్, ఖలీల్‌పై బాల్ టాంపరింగ్ ఆరోపణలు.. బ్యాన్ చేయాలని ఫ్యాన్స్ డిమాండ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** చెపాక్ వేదికగా ఆదివారం (మార్చి 23) ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడిన సంగతి తెలిసిందే. సొంతగడ్డపై అద్భుతంగా ఆడిన చెన్నై సునాయాస విజయాన్ని అందుకుంది. దీంతో ఎప్పటిలాగే ముంబై తమ టోర్నీ ప్రారంభ మ్యాచ్ ఓడిపోగా.. చెన్నై గెలుపుతో సీజన్ స్టార్ట్ చేసింది. ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఇద్దరు క్రికెటర్లపై బాల్ టాంపరింగ్ ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ కలిసి బాల్ టాంపరింగ్ చేశారని కొంతమంది అభిమానులు భావిస్తున్నారు. ఈ బ్లాక్ బస్టర్ సమరంలో ముంబై టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగింది. తొలి ఓవర్ ఖలీల్ అహ్మద్ బౌలింగ్ స్టార్ట్ చేయడానికి ముందు కెప్టెన్ గైక్వాడ్.. ఖలీల్ దగ్గరకు వచ్చి ఏదో మాట్లాడుతున్నాడు. అదే సమయంలో ఖలీల్ వెనక్కి తిరిగి జేబులో ఏదో తీస్తున్నట్టు.. గైక్వాడ్ కూడా అతని దగ్గర నుంచి ఏదో తీసుకున్నట్టు తెలుస్తుంది. అయితే వీడియోలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ఈ విషయం గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. అయితే కొంతమంది మాత్రం వీరిద్దరూ బాల్ టాంపరింగ్ చేశారని గట్టిగా ఆరోపిస్తున్నారు. అంతేకాదు కొంతమంది వీరిని బ్యాన్ చేయాలంటూ డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ మాత్రం బాల్ టాంపరింగ్ ఆరోపణలో నిజం లేదని.. గైక్వాడ్ కొత్త బంతిని ఖలీల్ కు ఇవ్వడానికి వచ్చాడని చెబుతున్నారు. ఖలీల్ తన చేతికున్న ఉంగరాన్ని గైక్వాడ్ కు ఇచ్చాడని.. అతను తన జేబులో వేసుకున్నాడని చెబుతున్నారు. చెన్నై అంటే నచ్చని కొంతమంది తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ అంటున్నారు. ఈ మ్యాచ్ లో ఖలీల్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇందులో కీలకమైన రోహిత్ శర్మ వికెట్ కూడా ఉంది. 2016, 2017లో జట్టు యజమాని స్పాట్ ఫిక్సింగ్ కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల చెన్నై సూపర్ కింగ్స్ జట్టును బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ గెలిచి టోర్నీలో బోణీ కొట్టింది. బౌలర్లు సమిష్టిగా రాణించడంతో పాటు.. ఓపెనర్ రచీన్ రవీంద్ర( 45 బంతుల్లో 65:2 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ గైక్వాడ్ (53) హాఫ్ సెంచరీలతో చెన్నై 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్ష్య ఛేదనలో చెన్నై 19.1 ఓవర్లలో 6 వికెట్లను 158 పరుగులు చేసి గెలిచింది.

## ఐపీఎల్‌లో మిస్సింగ్.. పాకిస్థాన్‌లో రూలింగ్: కరాచీ కింగ్స్ కెప్టెన్‌గా సన్ రైజర్స్ మాజీ స్టార్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా మాజీ స్టార్ ప్లేయర్ డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కొంత ఒడిదుడుకులను ఎదుర్కోనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని చెప్పినా అతన్ని పరిగణలోకి తీసుకోలేదు. ఆ తర్వాత ఐపీఎల్ లోనూ వార్నర్ కు నిరాశే ఎదురైంది. రూ.2 కోట్ల రూపాయలతో 2025 మెగా ఆక్షన్ లోకి వచ్చిన ఈ విధ్వంసకర ఓపెనర్ ను ఎవరూ కొనలేదు. దీంతో వార్నర్ శకం ముగిసిందనున్నారు. అయితే ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్ లో అదరగొట్టాడు. సిడ్నీ థండర్ జట్టు తరపున అద్భుతంగా ఆడి పాకిస్థాన్ సూపర్ లీగ్ కు సెలక్ట్ అయ్యాడు. ఐపీఎల్ లో అమ్ముడుపోని వార్నర్.. పాకిస్థాన్ సూపర్ లీగ్ లో భారీ ధరకు కొనుగోలు చేయడం విశేషం. 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో ప్లాటినం డ్రాఫ్ట్‌లో 44 మంది ఆటగాళ్లలో వార్నర్ కూడా ఉన్నాడు. దీంతో ఈ ఆసీస్ మాజీ ఓపెనర్ తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. అంతేకాదు 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ కింగ్స్ కు వార్నర్ కెప్టెన్ గా ఎంపికయ్యాడు. సోమవారం (మార్చి 24) కరాచీ కింగ్స్ జట్టుకు వార్నర్ కెప్టెన్ అని ఆ జట్టు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. 2024 సీజన్ లో కరాచీ కింగ్స్ ను నడిపించిన షాన్ మసూద్ ను పక్కన పెట్టి వార్నర్ కు సారధ్య బాధ్యతలు అప్పగించడం విశేషం. గత సీజన్ లో కెప్టెన్ షాన్ మసూద్ చేసిన కృషికి జట్టు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. 2024 టీ20 వరల్డ్ కప్ లో భారత్ తో ఆసీస్ మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. జనవరి 6, 2024 న టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్.. వన్డేలకు గుడ్ బై చెప్పారు. వార్నర్ కు ఐపీఎల్ లో అద్భుతమైన రికార్డ్ ఉంది. రెండు సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకోవడంతో పాటు 2016 లో సన్ రైజర్స్ హైదరాబాద్ కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ లో ఈ సారి నిరాశే మిగిలినా అతనికి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కెప్టెన్సీ ఆఫర్ రావడం ఊరట కలిగిస్తుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 పదో ఎడిషన్ షెడ్యూల్ వచ్చేసింది. ఏప్రిల్ 11న ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 18 న ఫైనల్ తో ముగుస్తుంది. తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఐపీఎల్ తో పోటీ పడనుంది. ఐపీఎల్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరుగుతుంది. ఐపీఎల్ తర్వాత పాకిస్థాన్ సూపర్ లీగ్ ను ఎక్కువగా చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారు. ఈ సారి రెండు లీగ్స్ క్లాష్ అవ్వడంతో క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్ లభించనుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ గా ఇస్లామాబాద్ యునైటెడ్ బరిలోకి దిగుతుంది. టోర్నీ తొలి మ్యాచ్ లో లాహోర్ ఖలందర్స్ తో ఇస్లామాబాద్ యునైటెడ్ తలపడనుంది. రావల్పిండి వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. రావల్పిండి క్వాలిఫైయర్ 1తో సహా టోర్నమెంట్‌లోని 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. లాహోర్‌లోని ఐకానిక్ గడాఫీ స్టేడియంలో ఫైనల్, ఎలిమినేటర్స్ తో సహా మొత్తం 13 మ్యాచ్ లు జరుగుతాయి. కరాచీలోని నేషనల్ స్టేడియం, ముల్తాన్ చెరో ఐదు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మొత్తం 6 జట్లు (ఇస్లామాబాద్ యునైటెడ్, లాహోర్ ఖలందర్స్,పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్,కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్) టైటిల్ కోసం తలపడనున్నాయి.

## డేట్ లాక్ చేసుకోండి.. ఆ రోజే ఐపీఎల్‌లో తొలిసారి 300 పరుగులు: డేల్ స్టెయిన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఇప్పటివరకు 300 పరుగులు నమోదు కాలేదు. చాలా జట్లు 250 కి పైగా పరుగులు సాధించినా 300 పరుగుల స్పెషల్ మ్యాజిక్ ఫిగర్ ను ఇప్పటివరకు ఏ జట్టు టచ్ చేయలేదు. బ్యాటింగ్ పిచ్ లు, బ్యాటర్ల హవాతో ఐపీఎల్ లో బౌలర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. భారీ హిట్టింగ్ తో బౌలర్లను బ్యాటర్లు దడిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో 300 పరుగులు బాదడం ఖాయంగా కనిపిస్తుంది. అభిమానులు కూడా ఈ సారి 300 పరుగులు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మాటలకూ బలాన్ని చేకూరుస్తూ సౌతాఫ్రికా మాజీ స్టార్ బౌలర్ డేల్ స్టెయిన్ 300 పరుగులు ఏ మ్యాచ్ ద్వారా వస్తాయో జోస్యం తెలిపాడు.

"చిన్న జోస్యాన్ని చెబుతున్నాను. ఏప్రిల్ 17 న ఐపీఎల్ లో మనం తొలిసారి 300 పరుగుల స్కోర్ ను చూస్తాము". అని స్టెయిన్ తన ఎక్స్ లో రాసుకొచ్చాడు. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 17 న సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియం ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తుంది. ఇరు జట్లలో పవర్ ఫుల్ హిట్టర్లు ఉండడంతో స్టెయిన్ ఈ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయని అంచనా వేశాడు. హెడ్, అభిషేక్ శర్మ, క్లాసన్, ఇషాన్ కిషాన్, నితీష్ రెడ్డిలతో సన్ రైజర్స్ దుర్భేధ్యంగా ఉంది. మరోవైపు ముంబై జట్టులో రోహిత్ శర్మ, విల్ జాక్స్, సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి అంతర్జాతీయ స్టార్లు ఉన్నారు. ఆదివారం (మార్చి 23) సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏకంగా 528 పరుగులు నమోదయ్యాయి. ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో బ్యాటర్ల ధాటికి బౌలర్లు కుదేలయ్యారు. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 286 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ 242 పరుగులు చేసింది. ఇప్పటివరకు ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ సన్ రైజర్స్ పేరిట ఉంది. 2024 ఐపీఎల్ సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పై సన్ రైజర్స్ 287 పరుగులు చేసింది.

# 'అఖండ 2' బడ్జెట్ హద్దులు దాటుతుందా...?

నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రస్తుతం ఫుల్ జోష్ మీద ఉన్నారు. ఆయన అఖండ సినిమా మొదలుకుని వరుసగా వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో హిట్‌ను సొంతం చేసుకున్నారు. కలెక్షన్స్ విషయం పక్కన పెడితే వరుసగా నాలుగు సినిమాలకు బాలకృష్ణ సక్సెస్ టాక్‌ను దక్కించుకున్నారు. ప్రస్తుతం 'అఖండ 2' సినిమాలో బాలయ్య నటిస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న అఖండ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ముఖ్యంగా అఖండ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ వసూళ్లను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అఖండ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో అఖండ 2 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. గత ఏడాది కాలంగా అఖండ 2 సినిమా గురించి నందమూరి అభిమానుల్లో చర్చ జరుగుతోంది. అదుగో ఇదుగో అంటూ అఖండ 2 గురించి పెద్ద ఎత్తున పుకార్లు షికార్లు చేశాయి. బోయపాటి శ్రీను షూటింగ్ ప్రారంభించినప్పటి నుంచి అంచనాలు పెంచే విధంగా ఏదో ఒక లీక్ ఇస్తూనే ఉన్నారు. సినిమా కోసం మహా కుంభమేళలో ప్రత్యేకంగా షూటింగ్ చేశారు. అంతే కాకుండా హిమాలయాల్లోనూ షూటింగ్ నిర్వహించడం ద్వారా అంచనాలు భారీగా పెంచారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాను 14 రీల్స్ బ్యానర్‌లో రామ్ ఆచంట, గోపీ ఆచంటలు నిర్మిస్తున్నారు. మొదట ఈ సినిమాను రూ.150 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారనే వార్తలు వచ్చాయి. అఖండ 2 సినిమాకి ఉన్న బజ్ నేపథ్యంలో ఎప్పటికప్పుడు సినిమా బడ్జెట్‌ను పెంచుతూ వచ్చారు. షూటింగ్ కార్యక్రమాలను ఎక్కడా రాజీ పడకుండా చేస్తున్న కారణంగా పూర్తి అయ్యేప్పటి వరకు రూ.175 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు బడ్జెట్ పెరిగే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ఎస్ జే సూర్య, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలో కావ్య థాపర్ కీలక పాత్రలో నిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. అఖండ 2 సినిమాను 2025 సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. అఖండ 2 తాండవం అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో తమిళ్ యంగ్ హీరో ఆది పినిశెట్టి నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కోసం బోయపాటి రాజీ పడకుండా భారీ ఖర్చుతో అతి పెద్ద సెట్స్ నిర్మాణం చేస్తున్నారు. సెట్స్ నిర్మాణం కారణంగా బడ్జెట్ పరిధి భారీగా పెరిగి పోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. బాలకృష్ణ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే అఖండ 2 కచ్చితంగా రూ.250 కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక రూ.200 కోట్ల బడ్జెట్ అనేది అఖండ 2 సినిమాకు భారం కాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



## అందాల' రాశి' సౌందర్య లహరి





## అద్భుత మైన లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com